E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 94 (కాంప్లిమెంటరీ కాపీ) 10-2-2024 పేజీలు : 14

Digital Edition



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న..

భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు, వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న వరించింది. వ్యవసాయం, రైతుల సంక్షేమంలో ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించింది.

2



## ఈనెల 11న తిరుమలలో అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల :** లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల లోని నాదనీరాజనం వేదికపై ఫిబ్రవరి 11న 7వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం నిర్వహిస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జరిగే కార్యక్రమంలో అయోధ్యకాండలోని 22 నుంచి 25వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 155 శ్లోకాలు, యోగవాశిష్ఠం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేస్తారని వివరించారు.ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, ఎస్.వి.వేద విశ్వవిద్యాలయం, టీటీడీ వేదపండితులు, టీటీడీ సంభావన పండితులు, అన్నమాచార్య ప్రాజెక్ట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పండితులు కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.





# గ్రూప్-1 వయోపరిమితి 46

**హైదరాబాద్, ఫిబ్రవరి 9**

గ్రూప్-1 అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త చెప్పారు. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచుతామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని, త్వరలోనే పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. విపక్ష నేతలు రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని, కానీ.. తాము జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించేవాళ్లం కాదని, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకొని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు. త్వరలో పోలీసుశాఖలో 15 వేల ఉద్యోగాల నియామకాలు చేపడతామని, యూనివర్సిటీల్లో వీసీల ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. శుక్రవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌పై గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కృష్ణా జలాలను ఏపీకి రాసిస్తూ సంతకం పెట్టిందే గత కేసీఆర్ అని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి దక్కకుండా చేసి.. రైతుల పాలిట మరణశాసనం రాశారన్నారు. "కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పామంటున్నారు. కాంగ్రెసోళ్లు వస్తే కాకి ఎత్తుకుపోయిందని, కేంద్రానికి రాసిచ్చేశామని మమ్మల్ని బద్నాం చేస్తున్నారు. అసలు కృష్ణా జలాలు తెలంగాణ రైతులకు పొక్కబెట్టి ఏపీకి రాసిచ్చిందే కేసీఆర్. దీనికి సంబంధించి 2015లోనే ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలుపాయని కేంద్రమే

మిగతా 2లో

- రెండేళ్లు పెంచుతామన్న సీఎం
- రేవంత్'త్వరలోనే పరీక్ష నిర్వహిస్తాం
- బంధువులను పెట్టుకొనిఉద్యోగాలను అమ్ముకునేవాళ్లం కాదు
- కృష్ణా జలాలపై.. సంతకం పెట్టిందే కేసీఆర్
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఢిల్లీలో దీక్ష చేయాలి
- సాధించైనా రండి.. అమరులైనా కండి
- సాగర్‌పై ఏపీ ఖాకీల్ని అడ్డుకోలేని సన్నాసులు
- కొడుక్కి దక్కే పదవిలో నేనుండటం నచ్చట్లేదు
- విపక్షనేత కుర్చీ ఖాళీ ఉండటం దురదృష్టకరం
- 12న కృష్ణా జలాలపై చర్చ.. 13న మేడిగడ్డకు
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## చంద్రబాబుకు మళ్లీ ఉచ్చు బిగిస్తోన్న జగన్?

### ఢిల్లీలో పొత్తుల చర్చ వేళ కీలక పరిణామం..!

**అమరావతి ఫిబ్రవరి 09:** ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీల మధ్య వార్ ముదురుతోంది. ముఖ్యంగా విపక్షాల దూకుడును అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న సీఎం జగన్ మరోసారి కొరడా ఝుళిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో బీజేపీతో పొత్తు కోసం టీడీపీ అధినేత చంద్రబాబు చర్చలు జరుపుతున్న సమయంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీంతో టీడీపీ వర్గాలు ఉలిక్కిపడ్డాయి. చంద్రబాబుకు తాజాగా ముందస్తు బెయిల్ లభించిన కేసుల్లో ఒకటైన అమరావతి ఇన్నర్

మిగతా 2లో



పాపటపల్లి - జాన్ పాడు

## రైల్వే లైన్ రద్దు చేయాలి..!

- ప్రత్యామ్నాయంగా మూడు మార్గాల సూచన
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతి

2



## నెల ముందే వచ్చేసిన వేసవి కాలం...

తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరిక..

వివరాలు 2 లో..

దంతెవాడ జిల్లాలో

## తుపాకుల మోత

మావోయిస్టు చంద్రన్న మృతి

2



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న

ప్రతినిధి న్యూఢిల్లీ ఫిబ్రవరి 09:
భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది.మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.కాగా ఇటీవలే.. ఎల్ కే అద్వాణీ, కర్పూరీ ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో మొత్తం ఐదుగురికి ఈ ఏడాది ఐదు భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది.సాధారణంగా ఏడాదికి మూడు భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ప్రకటించడం విశేషం.చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వర%ౌా

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు,వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న..

ప్రతినిధి న్యూఢిల్లీ ఫిబ్రవరి 09:
వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న వరించింది. వ్యవసాయం, రైతుల సంక్షేమంలో ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించింది.దీంతో ఆయనకు భారత రత్న ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పష్టం చేశారు. డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథ జీకి భారతరత్న ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందని మోడీ తెలిపారు. ఎన్నో సవాళ్ల సమయంలో వ్యవసాయ రంగంలో భారతదేశం స్వావలంబన సాధించడంలో ఎమ్మెస్ స్వామినాథన్ కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు.భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా స్వామినాథన్ అద్భుతమైన ప్రయత్నాలు చేశారన్నారు. అందుకే ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు. వ్యవసాయంపై విద్యార్థుల్లో అభ్యాసం, పరిశోధనలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ గొప్ప దార్శనికుడని మోడీ ప్రశంసలు కురిపించారు..

## చంద్రబాబుకు మళ్లీ ఉచ్చు బిగిస్తోన్న జగన్?

మొదటిపేజీ తరువాయి

రింగ్ రోడ్డు కేసులో సీఐడీ విజయవాడ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. చంద్రబాబు ఢిల్లీలో బీజేపీతో చర్చల్లో మునిగి తేలుతున్న సమయంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్పులో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ నమోదు చేసిన ఈ కేసులో చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి నారాయణ, లోకేష్, లింగమనేని రమేష్ సహా పలువురి పేర్లను ఇందులో ప్రస్తావించింది.

అప్పట్లో సీఎంగా ఉన్న చంద్రబాబు, మున్సిపల్ మంత్రిగా ఉన్న నారాయణ సీఆర్డీఏకి ఎక్స్ అఫీషియో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ హోదాల్లో సింగపూర్ ప్రభుత్వానికీ, ఏపీ ప్రభుత్వానికీ మధ్య అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఒప్పందం జరిగిందని కేబినెట్ కు తప్పుడు సమాచారం ఇచ్చారని సీఐడీ ఆరోపిస్తోంది. కానీ అలాంటి ఒప్పందమేమీ జరగలేదని, ఇందుకు కేంద్రం అనుమతి కూడా లేదని సీఐడీ తేల్చింది. కేవలం నామినేషన్ ప్రాతిపదికన సింగపూర్ సంస్థ సుర్బానా జురాంగ్ కు పనులు అప్పగించినట్లు తెలిపింది.

ఈ వ్యవహారంలో హెరిటేజ్ ఫుడ్స్ తో పాటు మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్ అక్రమంగా లబ్ది పొందారనిసీఐడీ ఛార్జిషీట్ లో ఆరోపించింది. హెరిటేజ్ ఫుడ్స్ ఇన్నర్ రింగ్ రోడ్డు పక్కన 14 ఎకరాలు, మంత్రి నారాయణ బంధువులు 58 ఎకరాలు, లింగమనేని రమేష్ అప్పటికే ఉన్న తమ భూముల రేట్లు పెంచుకున్నారని సీఐడీ తెలిపింది. అయితే ఈ ఛార్జిషీట్ దాఖలుకు గవర్నర్ నుంచి సీఐడీ అనుమతి తీసుకోకపోవడంతో ఏసీబీ కోర్టు తిరస్కరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## దంతెవాడ జిల్లాలో తుపాకుల మోత

### మావోయిస్టు చంద్రన్న మృతి

రాయ్‌పూర్ ఫిబ్రవరి 09: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా- దంతెవాడ జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో గురువారం సాయంత్రం ఎన్‌కౌంటర్ జరిగింది.భద్రతా బలగాలు- పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత మృతి చెందారు. మావోయిస్టు డివిజన్ కమిటీ మాజీ సభ్యుడు చంద్రన్న అలియాస్ సత్యంగా గుర్తించారు.సుక్మా-దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో గురువారం రాష్ట్ర పోలీసులు, సిఆర్‌పిఎఫ్ బృందాలు మావోయిస్టులు ఉన్నారని సమాచారం రావడంతో జల్లెడ పడుతుండగా మావోలు తారసపడ్డారు.పోలీసులు కనిపించగానే మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు మృతి చెందాడు. చంద్రన్నపై రూ.8 లక్షల రివార్డు ఉంది.ఘటనా స్థలం నుంచి మందు గుండు సామాగ్రితో పాటు ఎకె47 రైఫిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# నెల ముందే వచ్చేసిన వేసవి కాలం...

ప్రతినిధి ఖమ్మం ఫిబ్రవరి 09:
ఫిబ్రవరి రెండో వారం ఇంకా రానే లేదు..అప్పుడే భానుడి ప్రతాపం కనిపిస్తుంది. గడిచిన రెండు, మూడు రోజుల నుండి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సారి ఎండలు ముందే రానున్నాయి అని.. గత ఏడాది కంటే కూడా ఎండల ఎక్కువగా ఉండనున్నాయి అని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. అంతేకాదు వాతావరణ శాఖ ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోమంటూ కొన్ని హెచ్చరికలను జారీ చేసింది.ఈ ఏడాది ఎండలు బాబోయ్ అనేలా ఉంటాయని అంటుంది వాతావరణ శాఖ. ఎల్ నినో ప్రభావంతో ఈ సంవత్సరం చలికాలం కూడా చాలా వేడిగా గడుస్తుంది. చలి కాలం కంప్లీట్ అవ్వడానికి ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ వాతావరణం మాత్రం వేడిగా మారుతుంది. గత సంవత్సరం తో పోల్చితే చలి కాలం లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఫిబ్రవరి చివరి నుండి వేసవి కాలం మొదలు అవుతుంది అని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. అంతేకాదు గతం కంటే ఎక్కువ ఎండ ప్రభావం ఈ వేసవి లో ఉండ నుంది అని అంటున్నారు నిపుణులు.

మామూలుగా మార్చి నెల మధ్య నుండి సమ్మర్ ఎఫెక్ట్ మొదలు అవుతుంది. కానీ ఈ సంవత్సరం నెల ముందు నుండే అంటే ఫిబ్రవరి ఎండింగ్ నుండి సమ్మర్ స్టార్ట్ మనడానికి రెడీ అవుతుంది అని వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీనంతటికీ కారణం వాతావరణ లో ఏర్పడిన ఎల్ నినో ఎఫెక్ట్ అని అంటున్నారు నిపుణులు. దీని వల్ల భూ తాపం ఎప్పటికప్పుడు పెరుగుతుంది అని అంటున్నారు. అయితే ఈ వేసవి లో వడ గాల్పుల ప్రభావం చూపనుంది అని.. సమ్మర్ మొత్తం లో హీట్ వేవ్స్ కొన్ని సార్లు ఎఫెక్ట్ చూపిస్తుంది అని అంటున్నారు నిపుణులు. అయితే తగిన జాగ్రతలు తప్పనిసరి అని అంటున్నారు.

## గ్రూప్-1 వయోపరిమితి 46

మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. అంతేకాదు.. నిన్న పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రి సమాధానం ఇచ్చారు. 2015-16లో రెండు రాష్ట్రాల అంగీకారంతోనే కృష్ణా జలాల వాటా తేల్చామని స్పష్టం చేశారు. ఆ తర్వాత 2016, 2017లోనూ సంతకాలు పెట్టారు. హరీశ్‌రావును అడుగుతున్నా. దీనికి ఏం సమాధానం చెప్తవు?" అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. కనీసం ప్రతిపక్షంలోనూ బాధ్యతగా లేకపోతే, నిజాలు చెప్పకుంటే.. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీలోనూ ఉండరని, నాంపల్లి దర్గా వద్దకో, బిర్లా మందిర్ వద్దకో వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలపై, రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లి జంతర్ మంతర్ వద్ద మోదీకి వ్యతిరేకంగా ఆమరణ దీక్ష చేపట్టాలన్నారు. అక్కడ పోలీసులు వారిని అరెస్టు చేయకుండా తమ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని చెప్పారు. "దీక్ష చేస్తూ అమరులైనా కండి.. లేదా సాధించైనా రండి" అని అన్నారు.

### పునర్విభజన చట్టాన్ని తానే రాశానన్నారు..!

కృష్ణా ప్రాజెక్టుల నీటి వాటాలపై కేసీఆర్ ప్రభుత్వం సంతకాలు పెట్టడమే కాకుండా.. ఇంకో అడుగు ముందుకు కూడా వేసిందని సీఎం రేవంత్ తెలిపారు. కేంద్రానికి కృష్ణా ప్రాజెక్టులు, గోదావరి ప్రాజెక్టుల్ని అప్పగించాక వాటి నిర్వహణ డబ్బులను కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వడానికి ఒప్పుకొందన్నారు. ఒక్కో దానికి రూ.200 కోట్ల చొప్పున నిధులను కూడా కేటాయిందని తెలిపారు. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖల్లో జరిగిన పాపాలన్నింటికీ ఆ పాపాల భైరవుడే కారణమని హరీశ్‌రావునుద్దేశించి వ్యాఖ్యానించారు. "పునర్విభజన చట్టంలో ప్రతీ పదాన్ని తానే రాశానని గొప్పగా చెప్పుకొనే కేసీఆర్.. కృష్ణా జలాల విషయంలో ఎందుకు మౌనం వహించారు. పునర్విభజన చట్టంలో కృష్ణా జలాలపై సభలో బిల్లు ప్రవేశపెట్టే సమయంలో లోక్‌సభలో కేసీఆర్, రాజ్యసభలో కేశవరావు పల్లెత్తు మాట అనలేదు. 2015లో కృష్ణా జలాలకు సంబంధించి 811 టీఎంసీల్లో 512 టీఎంసీలు ఏపీకి కేటాయించిందే కేసీఆర్ ప్రభుత్వం. రాష్ట్రానికి కేవలం 299 టీఎంసీలకు ఒప్పుకొని సంతకాలు పెట్టారు.మోదీపై కొట్లాడుతున్న మా కాళ్లలో కట్టెలు పెట్టి బోర్ల పడేసే ప్రయత్నం చేస్తున్నారు.

### రోజా పెట్టిన పులుసు తిని అలుసిచ్చారు

ప్రగతిభవన్‌లో జగన్మోహన్ రెడ్డికి కేసీఆర్ పంచభక్ష పరమాన్నాలు పెట్టి జీవో-203 రాసిచ్చారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ డైనింగ్ టేబుల్‌పై పునాదిరాయి పడ్డది. రోజుకు 8 టీఎంసీలు తరలించుకుపోయేలా అనుమతి ఇచ్చింది, టెండర్లు పిలిచింది, కాంట్రాక్టులు అప్పగించి పనులు పూర్తిచేసింది కేసీఆర్ హయాంలో కాదా.? ఏపీ పోలీసులు ఏకే-47 తుపాకులతో వచ్చి నాగార్జునసాగర్‌ను ఆక్రమించుకుంటే చాతకాని సన్నాసుల్లా ఇక్కడి ప్రభుత్వం చూస్తుండిపోయింది. దీనికి బాధ్యులెవరు.? వాళ్లు పెట్టిన పులుసుతిని అలుసు ఇవ్వడం వల్లే నేడు ఈ పరిస్థితి వచ్చింది. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాయలసీమకు వెళ్లి నేటి మంత్రి రోజా పెట్టిన రాగిసంగటి, రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమను చేస్తా అని వచ్చిండు. బేసిన్లు లేవు.. భేషజాలు లేకుండా మీరు కొట్టుకుపోండి అని అలుసు ఇచ్చినందునే.. మన జలాలను వాళు కొట్టుకుపోయిన్రు. కేసీఆర్ కళ్లముందే చంద్రబాబు ముచ్చుమర్రి కట్టారు. రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడును 44 వేల క్యూసెక్కులకు పెంచుకుని మన జలాలు తరలించుకుపోయారు. అయినా కేసీఆర్ ఎన్నడూ అభ్యంతరం తెలుపలేదు. కృష్ణ జలాల నుంచి రోజుకు 13 టీఎంసీల నీరు తరలించుకుపోతున్నారు. నెలరోజులు మనం కళ్లు మూసుకుంటే శ్రీశైలంలో మనకు బురద కూడా ఉండదు.

### 80వేల పుస్తకాలు చదివిన మేధావి ఎక్కడ.?

నల్లగొండలో ఫ్లోరైడ్ బాధితులను ఆదుకునేందుకు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోరాడి సాధించారు. అటవీ అనుమతులు రాకుంటే 42 కి.మి. సొరంగమార్గం ద్వారా ప్రాజెక్టు ప్రారంభించాం. 2014 నాటికి 32 కి.మీ. టన్నెల్‌ను పూర్తిచేసి కేసీఆర్ ప్రభుత్వానికి అప్పజెప్తే.. మిగిలిన 10 కి.మీ.ను ఏడాదిలోపు పూర్తిచేయాల్సి ఉండగా.. గత పదేళ్లలో 1.5 కి.మీ. మాత్రమే పూర్తి చేశారు. ఇంతకంటే చేతగానితనం, ఉంటుందా.? కల్వకుర్తి ఎత్తిపోతల నేటికీ పూర్తిచేయలేదు. పాలమూరు-రంగారెడ్డికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే గుంట భూమికి కూడా నీరు ఇవ్వలేదు. ఏపీలో రోజుకు 12.5 టీఎంసీలు కృష్ణా జలాలు తరలించుకుపోయే సామర్థ్యంతో ప్రాజెక్టులు కట్టగా.. ఇక్కడ కృష్ణానదిపై కట్టిన ప్రాజెక్టుల సామర్థ్యం 2 టీఎంసీలు కూడా లేదు. పదేళ్లు అవకాశమిచ్చినా పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం వెనుక కారణం ఎవరు.? సొంత రాష్ట్రంలో పదేళ్లలో జరిగినంత అన్యాయం ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రజలకు జరగలేదు. సెంటిమెంటును రెచ్చగొట్టి దానికి ఆయింట్‌మెంట్ పూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసుకోవడం తప్ప.. ప్రాజెక్టుల పూర్తిపై ఆలోచనే లేకుండా పోయింది. ఇంత కీలకమైన అంశం నేడు సభలో చర్చ జరుగుతుంటే 80వేల పుస్తకాలు చదివిన (కేసీఆర్) ఆయన రారు. ఇక్కడున్నవారు నిజాలు మాట్లాడరు.

## పాపటపల్లి - జాన్ పాడు రైల్వే లైన్ రద్దు చేయాలి..!

ఖమ్మం ఫిబ్రవరి09:
ఖమ్మం శివారు పాపటపల్లి నుంచి సూర్యాపేట జిల్లా జాన్ పాడు వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన రైల్వే లైన్ తక్షణమే రద్దు చేయాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఈ మార్గంలో లైన్ నిర్మాణం వల్ల రైతులు తమ విలువైన పంట పొలాలు నష్టపోతున్నారని, ప్రత్యామ్నాయ మార్గంలో సర్వే చేయాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో.. బాధిత రైతు ప్రతినిధులు వల్లూరి పట్టాబి, బానోత్ చంద్రావతి, గుర్రం రాము కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతిపాదిత రైల్వే లైన్ మార్గంలో ఎక్కువగా దళిత, గిరిజన, పేద రైతులు ఎక్కువ మంది ఉన్నారని.. వీరికి సాగు భూమి తప్ప.. మరే ఇతర వనరులు లేవని.. భూములు కోల్పోతే రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని బాధిత రైతు ప్రతినిధులు.. రైల్వే మంత్రి కి మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర.. ప్రతిపాదిత లైన్ కు ప్రత్యామ్నాయంగా మరో మూడు మార్గాలను రైల్వే మంత్రి కి సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలను కచ్చితంగా పరిశీలించి.. రైతులకు నష్టం జరగకుండా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే పనులను సైతం నిలుపుదల చేసేలా తక్షణమే ఆదేశాలు ఇస్తానని రైల్వే మంత్రి హామి ఇచ్చారు.

### గార్ల రైల్వే స్టేషన్ సమస్యలపై కూడా..

గార్ల రైల్వే స్టేషన్ లో నెలకొన్న పలు సమస్యలపై ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న ప్లాట్ ఫాం లను విస్తరించాలని, స్టేషన్ లో డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, శాతవాహన, ఇంటర్ సిటీ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. వీటిపై కూడా రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అంతరాష్ట్ర జేబు దొంగల ముఠా అరెస్ట్



ఖమ్మం ఫిబ్రవరి 09:
రద్దీగా ఉండే బస్‌స్టాండులో మాటు వేసి ప్రయాణికుల విలువైన సామాన్లు దొంగిలించే అంతరాష్ట్ర జేబు దొంగల కిలాడీ గ్యాంగ్ ను ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల చెందిన ఏడుగురు ముఠా సభ్యులు, రావుల పార్వతి,రావుల రమణ,దాసు యేసు మణి,దాసు యాకూబ్,మల్లాది సిద్ధరావు,కొమ్మురాము,బూరుగు సత్యనారాయణ, వీరు పథకం ప్రకారం ములుగు జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క,సారలమ్మ మహా జాతరకు వెళ్లి అక్కడకు వచ్చే భక్తుల విలువైన వస్తువులు, డబ్బులను చోరీ చేసేందుకు రైలులో బయలుదేరారని తెలిపారు. నిందుతులు ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగి ఖమ్మం బస్‌స్టాండు తదితర ప్రాంతాంలో అనుమానాస్పద తిరుగుతున్న నిందుతులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ ముఠా సభ్యుల వ్యవహారం బయట పడిందని తెలిపారు. నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రద్దీగా జాతరలు,ఉత్సవాలు, బస్సు ప్రయాణికుల చుట్టూ నిలబడి దృష్టిని మరల్చి పర్సులు, బ్యాగ్ లు కత్తిరించి విలువైన వస్తువులు,డబ్బులు చాకచక్యంగా దొంగిలిస్తారని, కాబట్టి మేడరం జాతరకు వెళ్లే భక్తులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా వుండాలని విజ్ఞప్తి చేశారు.గత కొన్ని ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ లో చోరీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు, వీరిపై ఆయా జిల్లాలో 50 కేసుల వరకు నమోదు అయినట్లు తెలిపారు.



# జనహృదయాలకు చేరువైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు





**-మృతుల కుటుంబాలకు యాభై కేజీల చొప్పున బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేత**

**ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి/ 9**

కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో శుక్రవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన కడారి కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు తల్లి కొమరమ్మ భార్య సమ్మక్క,కుమారులు అనిల్,వంశీ,కుమార్తె సౌజన్య లను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కొమరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిర్రు వెంకట నర్సమ్మ కుటుంబ సభ్యులైన భర్త వెంకటయ్య ను కుమారులు సారయ్య, సంపత్,శ్రీనివాస్, కుమార్తెలు ఎలేంద్ర, విజయ లను పరామర్శించి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి సమ్మి గౌడ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీ రెడ్డి, మూల భూలోక రెడ్డిలు మాట్లాడుతూ మన గ్రామంలో ఏ కుటుంబాలైె నా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే గ్రామానికి చేరుకొని ఆ యొక్క కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు. ఇలా మన గ్రామానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మాజీ సర్పంచి నాగేల్లి జ్యోతి శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాట్లాడుతూ మన గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు అంతా ఇంతా కావని ప్రతి ఒక్కరూ తన వాళ్లే అనుకొని అన్నా ఫలానా కుటుంబానికి మీ సేవలు అవసరమని తెలిపిన వెంటనే వారి వద్దకు చేరుకొని వారి నుండి సహాయాన్ని పలు రకాలుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నందుకు మీకు ఎంతగానో కృతజ్ఞతలమని తెలిపారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన గ్రామంలో నా పై చూపిస్తున్న ఆధార అభిమానాలకు సంతోషిస్తూ మీ గ్రామానికి నా సేవలు అందేలా మీరందరూ మీలో ఒక్కడిగా నన్ను కలుపుకొని మీ సహాయ సహకారాలు నా నుంచి అందించే ఈ సేవలకు ఎల్లవేళలా అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని ఇప్పటికీ ఎప్పటికీ మీకు మీ గ్రామానికి నా సహాయ సహకారాలు అందజేస్తూనే ఉంటానని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం గోపాల్ రెడ్డి, బీరం జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ రాజు,మాజీ ఉపసర్పంచ్ లు కొత్తపల్లి చంద్రయ్య, గుజ్జునూరి శివయ్య,నర్సింగోజు రాజు,ఎడ్ల వెంకన్న, గాదెగోని నరేష్,యర్నం శ్రీరాములు,దాసరి కొమురుమల్లు,బొల్లు సంతోష్,మాంకాల విలేఖరి సారయ్య, మండి పెల్లి నాగరాజు నాగెల్లి మధు మంకాల వెంకన్న సామకూరి నరసయ్య,మందుల పరిసరాలు ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన జమీల్ అహ్మద్ ను అభినందించిన జిల్లా కలెక్టర్



**ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్ అహ్మద్, ప్రతినిధులు వెంకటరమణ, గోవర్ధన్, శ్రీధర్ గౌడ్ ల సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న అభినందించారు.

## ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ గ్లోబల్ అచీవర్ అవార్డుకు ఎంపికైన శివలీల.

ప్రజా గొంతుక న్యూస్గుర్రంపోడు......




నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కంబాల శివలీల తెలంగాణ ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ వారి గ్లోబల్ అచీవర్ 2024 పురస్కారానికి ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు.ఈ అవార్డును శనివారం హైదరాబాదు రవీంద్రభారతిలో తెలంగాణ ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు డా: ఆలూరి విల్సన్,ప్రధాన కార్యదర్శి డా:ఎన్ ఇందిర,గౌరవ అధ్యక్షులు శ్రీమతి అంజనీ కుమారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్లు కంబాల శివలీల తెలిపారు.ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ..సామాజిక రంగంలో తాను చేసిన సేవలను గుర్తించి గ్లోబల్ అచీవర్ 2024 పురస్కారాన్ని అందజేస్తున్న ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

## దళిత బంధు నిధులు ఎక్కడ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //చర్ల//

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అంబేద్కర్ సెంటర్ వద్ద దళిత బంధు లబ్ధిదారులు నిరాహార దీక్ష చేపట్టామనీ దళిత బంధు సాధన కమిటీ అధ్యక్షులు తడికల. బుల్లబ్బాయి. కార్యదర్శి కుప్పాల. నిరంజన్ తెలిపారు. ఈ నిరాహార దీక్షకు దళిత బంధు సాధన రాష్ట్ర అధ్యక్షులు కోకిల. మహేష్. కార్యదర్శి చిట్టిమల్ల. సమ్మయ్య.ఈ దీక్షలో పాల్గొని దళిత బంధు లబ్ధిదారులందరికీ తమ సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దళితుల జీవితాలలో వెలుగు తీసుకురావాలన్న లక్ష్యంతో మాజీ సీ.ఎం. బి.ఆర్.ఎస్ పార్టీ కే.సీ.ఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిదారులకు చాలామందికి నిధులు మంజూరు చేశారని ఆ తర్వాత ఎలక్షన్లు వచ్చి కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రెండో విడత లబ్ధిదారుల నిధుల మంజూరు విషయంలో జాప్యం జరుగుతోందని భద్రాచలం నియోజకవర్గం లో రెండో విడతలో దళిత బందు లబ్ధిదారులు చాలామంది ఎంపికయ్యారని గత ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని దీంతో పాటు కొంతమంది ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అకౌంట్లు ఫ్రీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మాయందు దయవుంచి దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే తమ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట మల్ల. రవి, బండి. మధు, కొంబత్తిన. రాము, పాగా. రాంప్రసాద్, వన్నాల. క్రాంతికుమార్, చందమల్ల.వాని, ఏనూటి. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ప్రజా గొంతుక గద్వాల టౌన్...........

శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించు శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి శ్రీ స్వామివారి ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశము, గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరుణము, మహా కలశ స్థాపన తదితర కార్యక్రమాలతోపాటు సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ స్వామి, అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరు అని ఆయన కోరారు.

### స్కౌట్స్ అండ్ గైడ్స్ 'ప్యాట్రోల్ లీడర్ శిక్షణా శిభిరం'ను

## ప్రారంభించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ : ఆర్‌సి కే.బసవయ్య

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 9/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) తెలంగాణ రాష్ట్ర, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారి ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 09 శుక్రవారం తారీఖు నుండి 13వ తేదీ వరకు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పాఠశాల విధ్యార్థులకు నిర్వహించే ఐదు రోజుల ప్యాట్రోల్ లీడర్ శిక్షణా శిబిరం ను 9 శుక్రవారం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% ఆర్‌సి %డ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీ కే.బసవయ్య హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు మరియు విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ ప్యాట్రోల్ లీడర్ శిక్షణా శిభిరం యొక్క ముఖ్య ఉద్దేశం ప్యాట్రోల్ లీడర్ ఎలా ఉండాలనే ప్రాథమిక సూత్రాలపై స్కౌట్‌లకు బోధించడం, నాయకత్వ సాధారణ సూత్రాలు, వారి వ్యక్తిగత స్కౌటింగ్ నైపుణ్యాలను మెరుగుపరచడం వంటివి మరియు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను యువ తోటి స్కౌట్‌లకు శిక్షణ ఇచ్చి వారిని ఉత్తమ స్కౌట్స్ లీడర్స్ గా రూపొందిచెందుకు గాను మరియు ఇక్కడ నేర్చుకున్న అంశాలపై పట్టు సాధించి గవర్నర్ మరియు రాష్ట్రపతి అవార్డులను పొందాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% ఆర్‌సి %డ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీ కే.బసవయ్య గారితో పాటు డివై.పిఎం %డ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, సింగరేణి ఎయిడెడ్ కొత్తగూడెం, ఇల్లందు, గోలేటి, మందమర్రి పాఠశాలల నుండి, మాస్టర్ ఈకే విద్యాలయం, శ్రీ శారదా విద్యాలయం,సెంట్ విన్సెంట్, బాలాజీ స్కూల్, భూపాలపల్లి , ఉజ్వల ఉన్నత పాఠశాల, ఫాతిమా ఉన్నత పాఠశాల, కాగజ్ నగర్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్కౌట్స్ స్టూడెంట్స్ , వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్

రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో గల రెండు నిరుపేద కుటుంబాలకు కడకుంట్ల జగదీశ్వర్ తన జన్మదిన వేడుకల సందర్భంగా బియ్యం, కూరగాయలు, నూనె పప్పు తదితర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం సంతృప్తిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి,

చింతకుంట సాయికుమార్, మారంపెల్లి హరీష్, ఇమ్మడి విజయ్, సయ్యద్ రసూల్, కళ్లెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి దర్గా వద్ద ఈ నెల 11,12 నాడు ఉర్సు ఉత్సవాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/రఘునాథపల్లి:



దర్గా హజ్రత్ సయ్యద్ బురహానుద్దిన్ షా యాకూబ్ షా రహమతుల్లా లే అలై గ్రామం గోవర్ధనగిరి మండలం రఘునాథ్ పల్లి జిల్లా జనగామ మహా ఉర్సు ఉత్సవాలు గంధం అనగా సందల్ ఫిబ్రవరి 11వ రోజు న సాయంత్రం 5 గంటలకి 896 వఉర్సు ఉత్సవాలు జనాబ్ అబ్బాస్ సాహెబ్ ముతవలి ఇంటి నుండి బయలుదేరి గ్రామ ఊరేగింపు అనంతరం దర్గాకు చేరి అత్యంత భక్తి శ్రద్ధలతో సలాం ఫాతియా చదివి గంధం కార్యక్రమం ముగించబడునని దర్గా ముతవలి అబ్బాస్ సాహెబ్ తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం తర్వాత రాత్రి 8:30 గంటలకి ప్రముఖ హైదరాబాద్ బృందం వారిచే కవ్వాలి ప్రోగ్రాం నిర్వహించబడునన్నారు.మరునాడు ఫిబ్రవరి 12 నాడు సాయంత్రం దీపారాధన,రాత్రి 7 గంటలకు ముతవల్లి ఇంటి నుండి చాదర్ గిలాఫ్ దర్గా షరీఫ్ కు చేరునని,అనంతరం దీపాలు వెలిగించి ఫాత్యా సలాం ద్వారా కార్యక్రమం ముగించబడునన్నారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ ఉత్తమ పత్రికా విలేకరి 2024 అవార్డుకు ఎంపికైన రావుల వెంకటనారాయణ గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు,భాషాపాధ్యాయులు రావుల వెంకటనారాయణ గౌడ్ తెలంగాణ ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ వారి ఉత్తమ పత్రికా విలేకరి 2024 పురస్కారానికి ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు.ఈ అవార్డును శనివారం హైదరాబాదు రవీంద్రభారతిలో తెలంగాణ ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు డా: ఆలూరి విల్సన్,ప్రధాన కార్యదర్శి డా:ఎన్ ఇందిర,గౌరవ అధ్యక్షులు శ్రీమతి అంజనీ కుమారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్లు పాత్రికేయులు వెంకట నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పత్రికా రంగంలో తాను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ పత్రికా విలేకరి 2024 పురస్కారాన్ని అందజేస్తున్న ఆలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరామర్శ......



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని జనగాం నియోజకవర్గం చేర్యాల గ్రామంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు అమ్మగారు ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెవిటి లింగం,ఎన్.ఎస్. యూ.ఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్,సందుల సురేష్,ఉట్లపల్లి శ్రీనివాస్,కాటం మల్లేశం,ఎలుగల దుర్గయ్య,ఎండి కాజా,అంబాల నాగేశ్వర్ గౌడ్, బందెల మైపాల్ రెడ్డి,ఎలుగల నాగరాజు,పోతిగంటి ప్రసాద్,తుమ్మ శ్రీనివాస్,సువర్ణ శ్రీకాంత్,తాటిపాముల పరశురాములు గౌడ్,బుట్టి యాదగిరి,వెలగల రాజు,పచ్చిమడ్ల వెంకటయ్య,ఎండి నవాజ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ ను

# ఆహ్వానించిన జోగులాంబ దేవస్థానం నిర్వాహకులు

ప్రజా గొంతుక గద్వాల టౌన్............. ఈ నెల 14వ తేదిన జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలకు గవర్నర్ తమిళసై సౌందర రాజన్ ను శ్రీ జోగులాంబ దేవస్థానం నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం హైద్రాబాద్ లోని రాజ్ భవన్ లో ఆలయ ఇఓ పురంధర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య ,ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ,జోగులాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గవర్నర్ తమిళ సై సౌంజర్ రాజన్ ను కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అలాగే అమ్మవారి జ్ఞాపికను ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ ఏడాదిలో ఒక సారి మాత్రమే జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుంది అని అన్నారు. ఆ రోజు అమ్మవారిని దర్శనం చేసుకోవడం మహాభాగ్యం అని చెబుతూ ఆహ్వానించారు.

## ఘనంగా పీ ఆర్ టీ యు ఆవిర్భావ దినోత్సవం



పెద్దవంగర ఫిబ్రవరి 9(ప్రజా గొంతుక )

పీ ఆర్ టీ యు పెద్దవంగర మండల శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9వ తేది కీ. శే. లు సామల యాదగిరి( పీ ఆర్ టీ యు వ్యవస్థ పకులు )జన్మదినాన్ని పురస్కరించుకొని పీ ఆర్ టీ యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల శాఖ అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి పీ ఆర్ టీ యు జెండా ను ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా రిటైడ్ గెజిటడ్ హెడ్మాస్టర్ వేముల సత్యనారాయణ ను పూల మాల శాలువా మెమోటో తో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలు పీ ఆర్ టీ యు సంఘం కృషి ఫలితమే అన్నారు. పీ ఆర్ టీ యు సంఘం ఉపాధ్యాయులకు కల్పవృక్షం లాంటిదని,పీ ఆర్ టీ యు సంఘానికి అందరం అండగా వుండాలని మరియు ఇంకా అనేక సౌకర్యాలను సాధిచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్,రాష్ట్ర,జిల్లా, మండల సభ్యులు బి. సోమయ్య,ఎస్. ప్రభాకర్ రెడ్డి,సురేష్ కుమార్, అంజయ్య,వెనకన్న,హైమ, కరుణ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి 17 ఎం పి స్థానాలు గెలుస్తుంది



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

బహు భాషా కోవిదుడు అపార చానిక్యుడు దేశ ఆర్థిక స్థితిగతిని మలుపు తిప్పిన నాయకుడు మాజీ ప్రధాని పి వి నరసింహా రావు కు భారత ప్రభుత్వం భారత రత్న పురస్కారం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.రేపు జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాలు బి జె పి గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్,కౌన్సిలర్ పోలజు శ్రీధర్ బాబు గుజ్జుల సురేందర్ రెడ్డి,పాలకుర్ల జంగయ్య,దాసోజు బిక్సమా చారి, ఉడుగు యాదయ్య,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కాసుల వెంకటేశం,ఆది చిరంజీవి,ఎర్ర గణేశ్ ,సందగల్ల కిరణ్నాగరాజు,బుచ్చయ్య,మహేందర్ రెడ్డి, లింగారెడ్డి,శేఖర్ రెడ్డి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మేడారం సమ్మక్క-సారక్క తల్లులకు నిలువెత్తు

# బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్/ములుగు/
ప్రతినిధి: కె అనిల్ కుమార్.

హాజరైన మంత్రులు కొండా సురేఖ, సీతక్క పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు. తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన సీఎం. తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి.

మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వం.

# మేడారం సమ్మక్క-సారక్క తల్లులకు నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

హాజరైన మంత్రులు కొండా సురేఖ, సీతక్క పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు.తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన సీఎం.

తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వం.



# విచ్చల విడిగా పరిమితికి మించి బెల్ట్ షాపులు

పైగ సమయ పాలన పాటించని నిర్వాహకులు

వేకువ జామున 4 నుండి మద్యం విక్రయాలు

బెల్ట్ షాపులు నిర్మూలన ఏక్కడ.?

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మాటలకే పరిమితమ...?

నిషా నిడలో షాద్ నగర్ నియోజక వర్గం

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని మద్యం నిర్మూలనకు అడ్డుకట్ట వేయాలని ప్రజల విజ్ఞప్తి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి




బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి విధితమే.కానీ ఆ హమి వాగ్దానాలకే పరిమితమైందని ఆచరణలోకి సాధ్యం కాలేదని బహుజన సమాజ్ పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు తుప్పరి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మద్యాన్ని వైన్స్ ల ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వమే అమ్ముతుంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నియంత్రణలో నడుస్తాయి. అయితె షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చల విడిగా అనధికారిక మద్యం కేంద్రాలుగా గ్రామాల్లో వెలిశాయి. వీటితో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. ఇప్పుడు మందు దొరకని పల్లెలు అంటూ లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బెల్టు షాపులు ప్రజల్ని మద్యానికి బానిసను చేస్తున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పరిమితికి మించి 17 నుంచి 20 వరకు బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఇందులో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో సమయ పాలన పాటించకుండా వేకువ జామున 4 గంటల నుండే బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో గ్రామాల్లో ఎంతో మంది తాగుడుకు బానిసై జీవితాలు చిన్నబిన్నం చేసుకున్న సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. మత్తుకు బానిసై ఇంటి పెద్దను కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడ్డ ఘటనలు జరుగుతున్నాయి.ముఖ్యంగా యువతపై ఇవి తీవ్ర ప్రభావం చూపాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి. కల్తీ మద్యం దందా కూడా జోరుగా సాగుతోంది. మారో వైపు యువత తాగుడుకు బానిసై అనేక నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు అధికార పార్టీ అండదండలతో మమ్మల్ని ఎవ్వడ్రా ఆపేది అంటూ విర్రవీగుతూన్నారు. ప్రజల ప్రాణాలు పోతే మాకేంటి డబ్బే ముఖ్యం అంటున్నారు.మహిళలు ప్రజాసంఘాలు మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన బెల్ట్ దుకాణాల నియంత్రకు చెక్ పెడుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైన షాద్ నగర్ నియజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ పూర్తి స్థాయిలో పర్యవేక్షించి బెల్ట్ షాపులకు అడ్డు కట్ట వేయాలని ప్రజలు తమ వేదనను వెళ్లగాక్కుతున్నరు.

# ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో వేలం పాటలు..

ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో టెంకాయలు గుమ్మడికాయలు పసుపు కుంకుమ అగర్బత్తి, కిరాణం మరియు పూజ సామాగ్రి, పేలాలు పుట్నాలు, వంట చెరుకు, వెహికల్ పార్కింగ్, కూల్ డ్రింక్స్, పూల దండలు, టెంకాయ ముక్కలు ప్రోగు చేసేటకు, తల్లి ఆరాధన. కు తేదీ 3 మార్చి 2024 నుండి 2 మార్చి 2025 సంవత్సరం కు గాను అమ్ముకొను హక్కు కొరకు బహిరంగా వేలం పాటలు ఆలయ ఈవో బి సదయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి అలాగే ధర్మకర్తల సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించగా టెంకాయలు గుమ్మడికాయలు పసుపు కుంకుమ అగర్బత్తి అమ్ముకొను హక్కు కొరకు 5,29,000/-రూపాయలతో పచ్చిమట్ల సునీల్ దక్కించుకున్నారు

కూల్ డ్రింక్స్ అమ్ముకునే హక్కు కొరకు 1,63,000/-రూపాయలతో మాటేటి సందీప్ దక్కించుకున్నాడుపూలు దండలు 4,65,000/-చింతం రాజయ్య దక్కించుకున్నారు

కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు కొరకు1,72,000/-రూపాయలతో నేదురు బాలయ్య దక్కించుకున్నారు అలాగే

కిరాణం మరియు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు కొరకు టెండర్ బాక్స్ లో ఒకటే షీల్డ్ కవర్ వేయడంతో ఆ షీల్డ్ కవర్ నాగపురి రవి వేశారు బహిరంగ వేలంలో షీల్డ్ కవర్ విప్పగా 10,56,326/- రూపాయల విలువ ఉందని టెండర్ బాక్సులో ఒకరే వేయడంతో దీనికి సంబంధించిన టెండర్ ను పూర్తి చేయలేదని ఈ విషయాన్ని ఆలయ ఈవో ను వివరణ అడుగగా ఈ విషయాన్ని పై అధికారులకు తెలుపుగా నిలుపుదల చేయాలని అధికారులు తెలిపినారని అలాగే పేలాలు పుట్నాలు ,వంటచేరుకు, వెహికిల్ పార్కింగ్ ,తల్లి ఆరాధన అమ్ముకొను అక్కు కొరకు బహిరంగ వేలం పాటలో ఎవరు పాల్గొనలేదని ఆలయ ఈవో సదయ్య తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు బత్తుల రమేష్, డాక్టర్ కె సతీష్, మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, చింతం మొగిలి, రాపర్తి మల్లేష్, కర్రే కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్ భాస్కర్ రాజయ్య. ఆలయ ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య. టెండర్ లో తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు మధిర వార్త ప్రపంచం పాత్రికేయులు మువ్వా రామకృష్ణ లక్ష్మీ చిన్న కుమారుడు మువ్వా సాయి కమల్ పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. మువ్వా సాయి కమల్ మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మీకు మంచి ఆరోగ్యము, మీరు మంచి ఉన్నత స్థానానికి రావాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము.మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ కార్యక్రమంలో విలేకరులు పల్లబోతుల ప్రసాద్ రావు వేముల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మువ్వా రామకృష్ణ లక్ష్మీ ఈరోజు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423

# ప్రజా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం,పాతకమిటి రద్దు



ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నియామకానికి కి సభ్యులందరు సహకరిచాలి

**పెద్దవంగర ఫిబ్రవరి 9(ప్రజా గొంతుక )**

ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని సీనియర్ జర్నలిస్ట్ పానుగోత్ బాలాజీ అన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడారు.సుధీర్ఘ కాలంగా ప్రెస్ క్లబ్ లో పనిచేసి సంఘం అభివృద్ధికి,జర్నలిస్ట్ ల సంక్షేమంనకు తమ వంతు సేవలాందించినట్లు తెలిపారు. నేటితో పాత కమిటీ రద్దు అయ్యిందని కొత్త కమిటీ ఏర్పాటుకు ఒక కమిటీని నియమించిన విషయాన్నీ ప్రకటించారు.సీనియర్ జర్నలిస్ట్ లతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని,సభ్యులు జాబితా,ఎన్నికలు నియమావలి తదితర నిబంధనలతో కూడిన నివేదికను ప్రెస్ క్లబ్ కు సమర్పిస్తారని వివరించారు. కొత్త కమిటీ ఎన్నికకు, భవిష్యత్ రోజుల్లో ఉపయోగ పడేవిధంగా నియమ నిభందనలు రూపొందించనున్నట్లు చెప్పారు.వచ్చే ఆదివారంతో ఈ పక్రియ పూర్తి అవుతుందని, అదేరోజు ప్రెస్ క్లబ్ కు కొత్త కమిటీ నియామకం జరుగుతుంది అని వివరించారు.

సీనియర్ జర్నలిస్ట్ భద్రయ్య చారి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు సంఘములో ఉన్న గౌరవంను నిలబెట్టుకోవాలని, సీనియర్స్ జూనియర్స్ కు ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు.ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నియామకం పక్రియ ప్రశాంతంగా జరిగేలా సభ్యులంతా సహకరించాలని కోరారు.వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరు కుటుంబసభ్యులుగా కలిసి మెలిసి ఉండాలని సూచించారు.సీనియర్ జర్నలిస్టు ఓంకార్,లక్ష్మణ్, రాజు,శ్రీనివాస్,సుధాకర్ తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు విభేదాలకు తావివ్వకుండా అందరు కుటుంబసభ్యులుగా కలిసి మెలిసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,యాకన్న,మల్లేష్, శ్రీశైలం,చింతల ఐలయ్య, జలగం శ్రీనివాస్,పల్లపు శ్రీనివాస్ రత్నాకర్ రెడ్డి,సుధాకర్,భాస్కర్,రమేష్, మధు,విక్రమ్,సుధాకర్, రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు....

దిసోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు...

దిప్రజల్లో ఆందోళన కల్గిస్తున్నారు...

దిజనాలను భయభ్రాంతులకు గురిచేస్తే ఉపేక్షించం...

దితప్పుడు ప్రచారం చేసిన, పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు...

దిహుస్నాబాద్ లో ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నం జరగలేదు... ప్రజలు పుకార్లు నమ్మొద్దు...

దిఅనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి... తక్షణం స్పందిస్తాం...

దిప్రజల భద్రతతే ధ్యేయంగా పనిచేస్తాం...

దిహుస్నాబాద్ సి.ఐ కిరణ్, ఎస్.ఐ మహేష్...



కోహెడ/హుస్నాబాద్ ఫిబ్రవరి.09 (ప్రజా గొంతుక):-

హుస్నాబాద్ లోని మార్కెట్ గల్లీకి చెందిన మేకల శృతి తన ఇద్దరు చిన్న పిల్లలతో శుక్రవారం మార్కెట్ కి వచ్చి, కూరగాయలు కొంది. అవి బరువుగా ఉండడంతో అక్కడే ఉన్న సుందరగిరి గ్రామానికి చెందిన 60-65 సంవత్సరాలు గల కొద్దిగా తెలిసిన వ్యక్తికి తన పెద్ద పాప (4 సం)ను, తను కొన్న కూరగాయల బ్యాగ్ ను అతని బండిపై పెట్టి, అక్కడికి దాదాపు 120.మీ ల దూరంలో గల వాళ్ళ ఇంటి వద్ద దింపమని చెప్పడం జరిగింది. ఆ వ్యక్తి వాళ్ళ ఇంటి పక్కన గల మరో ఇంటి వద్ద దించి వెళ్లగా, ఆ పాప యొక్క తల్లి ఆందోళన చెందడం జరిగింది. ఆ సమయంలో అక్కడ ఉన్న కొంత మంది ఆ పాప కిడ్నాప్ అయిందని, వదంతులు సృష్టించగా, వాటిని కొంత మంది వీడియోస్, ఫొటోస్ తీసి సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేశారు. కాసేపటికి ఆ పాప వాళ్ళ ఇంటి దగ్గరే ఉందని తెలుసుకొన్నారు. కావున ప్రజలు నిజానిజాలు తెలియకుండా తొందరపడి అసత్య ప్రచారాలు, పుకార్లు, వదంతులు నమ్మొద్దని హుస్నాబాద్ సి.ఐ ఎర్రల కిరణ్ తెలిపారు. అలాగే వదంతులు, పుకార్లు సృష్టించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలియనివారికి పిల్లలను అప్పగించవద్దని సి.ఐ విజ్ఞప్తి చేశారు.

# బిఅరెస్ పార్టీ కి ఆటో కార్మికుల కోసం మాట్లాడే అర్హత లేదు..

యాదాద్రిలో కవితది 100 కోట్ల అవినీతి...........

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 9 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి

శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రతిపక్ష బిఅరెస్ పార్టీ ఎమ్మెల్యేల పై మండి పడ్డారు.బిఅరెస్ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి సభలో ఆటో కార్మికులను ఆదుకోవాలని మాట్లాడుతున్న సందర్భంలో మీ ప్రభుత్వం హయాంలో ఆటో కార్మికులకు న్యాయం చేయలేదని బీర్ల ఐలయ్య ఫైర్ అయ్యారు. యాదగిరిగుట్టను12వందల కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేశామని అనటం భక్తులు,ఆటో కార్మికులు,భూములు కోల్పోయిన బాధితుల బాధలు,చూస్తేనే అర్థం అవుతుందన్నారు.యదగిరిగుట్ట అభివృద్ధి పేరు మీద 500మంది కుటుంబాల పొట్టగొట్టారని మండి పడ్డారు. 300మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అలాంటి కుటుంబాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తో ఈ నెల 11తేదీన ఆటోలను యాదాద్రి కొండపైకి అనుమతిస్తున్నారని అన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీధర్ బాబు చొరవ తో ఆటో కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు.మంత్రి కొండా సురేఖ చొరవతో కొండపైన భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణం అవుతుందన్నారు. యాదగిరిగుట్ట ను వైటీడీఏ పేరుతో అడ్డాగా చేసుకొని కల్వకుంట్ల కవిత ,మంత్రి జగదీష్ రెడ్డిలు,50%నిధులను దోచుకున్నారని ఆరోపించారు.కనీసం యాదాద్రి లో ఆలయ అర్చకులకు కనీస సౌకర్యాలు లేవని ఇలాంటి పనులు మీ ప్రభుత్వంలో చేసారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బిఅరెస్ ఎమ్మెల్యేల పై మండిపడ్డారు.



# ప్రజాపాలన ఆన్లైన్ డేటా ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలి

**-ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా అరు గ్యారంటీలు మహాలక్ష్మి పథకం ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకెశ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటన చేశారు.జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలో అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు.ఆర్జీదారుల సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.ఒకవేళ సమాచారం తప్పైనట్లైతే మొబైల్ నంబర్ ద్వారా అర్జీదారులతో మాట్లాడి సరైన సమాచారం తీసుకొని నమోదు చేయాలని తెలిపారు.అనంతరం చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ కనెక్షన్ ల నమోదు వివరాలను తనిఖీ చేశారు.సంబంధిత సిబ్బందితో అర్జీదారుల వివరాలను నమోదు చేయించారు.ఈ మేరకు ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ రామ్మూర్తి,మండల ప్రత్యేక అధికారి కొర్నెలియోస్,ఎంపీడీవో వేణుగోపాల్,ఎంఆర్వో సరస్వతి, ఎంపీవో మధుసూదన్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యంలో మెరిసిన విద్యార్థిని





**-వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ పి.సౌమ్యశ్రీ కి మూడు బహుమతులు**
**- యూనివర్శిటీ స్థాయిలో స్టేట్ టాపర్**
**-పలువురి ప్రశంసలు పొందిన డాక్టర్ సౌమ్య శ్రీ**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

డా.వై.యస్.ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం పరిధిలో ఆయుర్వేద మెడిసిన్ ( బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ ) పరీక్ష ఫలితాల్లో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పాశికంటి సౌమ్యశ్రీ యూనివర్సిటీ టాపర్ గా నిలిచారు.ఆమె తల్లిదండ్రులు పాశికంటి రమాదేవి,శ్రీనివాస్ ల ప్రోత్సాహంతోనే పతకాలు బహుమతులు పొందటం జరిగిందని సౌమ్యశ్రీ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.వివరాల్లోకి వెళ్తే..సౌమ్య శ్రీ వరంగల్ హన్మకొండ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద విద్యా కళాశాలలో 2015-2016 సంవత్సరంలో (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసన్ అండ్ సర్జరీ) విద్యలో చేరింది.ఫిబ్రవరి 6వ తేదిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం 26వ స్నాతకోత్సవం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది.విజయవాడలోని వెన్యూ కల్యాణ మండపంలో ప్రతిభ చూపి రెండు తెలుగు రాష్ట్రాల నుండి స్టేట్ టాపర్ గా నిలిచినందుకు విద్యార్థిని డాక్టర్.పాశికంటి సౌమ్య శ్రీ కి బిఏఎంఎస్ ఆయుర్వేదిక్ మెడిసిన్ లో ఒక బంగారు పతకం,రెండు వెండి పతకాలు బహుమతులు రావటం జరిగింది.ఈ స్వర్ణ పతకాలను యూనివర్సిటీ ఛాన్స్ లర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అందజేశారు.తన తల్లిదండ్రుల,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే తాను యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్, బహుమతులు,పతకాలు సాధించగలిగానని సౌమ్యశ్రీ తెలిపారు.డాక్టర్ పాశికంటి సౌమ్యశ్రీ విద్యనభ్యసిస్తున్న సమయంలో ప్రసూతి స్త్రీ రోగ చికిత్స,శల్య చికిత్సలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు.ప్రసూతి స్త్రీ రోగ చికిత్సలో పీజీ చేసి మహిళలకు మంచి వైద్య సేవలను అందించాలని తమ కోరిక ఉన్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.చాలా సంతోషంగా ఉంది:

**- సౌమ్యశ్రీ తల్లిదండ్రులు,పి.రమాదేవి,శ్రీనివాస్..**

మా కూతురు డా.పాశికంటి సౌమ్యశ్రీ కి ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ చదవాలని చిన్నప్పటి నుండి ఎంతో కోరికగా ఉండేది.తన కోరిక మేరకు పట్టుదలతో చదువుతూ వచ్చింది.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టుదల విడువలేదు.తన కష్టానికి ప్రతిఫలం లభించింది.రానున్న రోజుల్లో మరింత ఉన్నతమైన స్థాయికి ఎదిగి నిరుపేదలకు అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము..మా కూతురు సౌమ్యశ్రీ కి పతకాలు, బహుమతులు రావటంతో కుటుంబ సభ్యులు కూడ ఎంతో సంతోషంగా ఉన్నారు.

# యాదాద్రి తరహాలో ఏడుపాయల అభివృద్ధి చేస్తాం

## మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు

పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్



తెలంగాణ కలియుగ దైవం యాదాద్రి లక్షినర సింహా ఆలయం తరహాలో ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తండ్రి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మాఘ అమావాస్య ను పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ బాల గౌడ్, ఇఓ మోహన్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో తన కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు గెలుపొందారనీ. అమ్మవారి క్షేత్రాన్ని యాదాద్రి ఆలయం తరహాలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని. మహా శివరాత్రి జాతర ఉత్సవాల కు ప్రత్యేక నిధులు 2కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరినట్లు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని. అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల క్షేత్రం సందర్శనకు తీసుకొని వస్తానన్నారు. గత పాలకులు ఏడుపాయల అభివృద్ధి కోసం 100కోట్ల నిధులు మంజూరు చేశారని కోతలు కోషారే తప్ప నిధులు కాగితాలకే పరిమితం అయ్యాయని ఎద్దేవ చేశారు. పదేళ్ళ పాలనలో ఏడుపాయల ఆలయాన్ని అభివృద్ధి చేయలేకపోయారని . నేటికీ శాశ్వత పనులు లేక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఏడుపాయల అభివృద్ధిని ఎల్లలు దాటెల కృషి చేస్తామన్నారు. ఏడుపాయల క్షేత్రం లో తన స్వంత నిధులతో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అయన వెంట జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల కోఆప్షన్ గౌస్, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, నరేందర్ గౌడ్, కిష్టయ్య, జనార్ధన్ రెడ్డి, సత్యనారాయణ, భరత్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ బిడ్డ కు భారతరత్న ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు

## బిజెపి గండిడ్ మండల అధ్యక్షుడు ప్రభు నాయక్

**ప్రజా గొంతుక న్యూస్గండీడ్ ఫిబ్రవరి 8**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్



తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల సృష్టి కర్త, బహుభాషా కోవిదుడు పీవి నరసింహ రావు మాజీ ప్రధాని, దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. నరసింహారావు వివిధ హోదాల్లో భారతదేశానికి విస్తృతంగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవమానాలు చేసినా వారికి భారత రత్న అందించిన భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి అభినందనలు మరియు పి.వి నరసింహ రావు గారి కుటుంబానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

# ప్రజాపాలన గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ దరఖాస్తుల ఇంటింటి సర్వేను పరిశీలించిన - ఆర్డిఓ శిరీష



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీల అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇటీవల జరిగిన ప్రజా పాలన గ్రామసభలలో గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ ఆన్లైన్ ప్రక్రియ ఇంటింటి సర్వే లో భాగంగా2024 ఫిబ్రవరి 9 ఉదయం నుంచి ఫిబ్రవరి 10 సాయంత్రం వరకు జరుగుతున్న అన్ని గ్యాస్ కనెక్షన్ల ఇంటింటి సర్వే యొక్క టీమ్ లను నేడు రెవెన్యూ డివిజనల్ అధికారిని శిరీష విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఎన్ కె నగర్ కాలనీ గ్రామపంచాయతీలను సందర్శించడం జరిగినది. గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల గృహాలకు తిరుగుతూ ఆన్లైన్ చేయు విధానంను పరిశీలించి, సెక్రటరీలను చేస్తున్నటువంటి ఆన్లైన్ చేయు విధానమును అడిగి తెలుసుకుని అధికారులు కూడా కొన్ని ఆన్లైన్ చేయడం జరిగినది. ఈ ఆన్లైన్ ప్రక్రియ రేపు సాయంత్రం వరకు త్వరితగతిన పూర్తి కావాలని ఆర్డిఓ ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు బి.భూమిక బొంతు బాబురావు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు బిల్ కలెక్టర్ లు సురేష్ వంశీ నిఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అఖిలభారత బంజారా సేవా సంఘం నూతన అధ్యక్షుడికి సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ హాలియా

నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో

నాగార్జున సాగర్ నియోజకవర్గం అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా అనుముల మండలం

కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సపావత్ పాండు నాయక్ ఆధ్వర్యంలోవారిని ఆహ్వానించి సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రతి గ్రామాలలో భోగ్ బండారు కార్యక్రమాలు ఘనంగా జరపాలని కోరారు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆదేశాల మేరకు బంజారా భవనాన్ని త్వరగా పూర్తి చేయించుకుందాం ఎల్ల వేలలా గిరిజనులకు అందుబాటులో ఉండి నా వంతు సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారుఅఖిల భారత బంజారా సేవా సంఘం నూతనంగా నియోజవర్గ అధ్యక్షుడు గాఎన్నికైన సందర్భంగా అన్ని మండలాల్లో యస్ టి సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానంచేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యస్ టి సెల్ అధ్యక్షుడు సపావట్ పాండు నాయక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి

గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్దార్ నాయక్ కాంగ్రెస్ పార్టీ 8 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ యం పి టి సి అనిల్ నాయక్ మాజీ యం పి టి సి తులిచనాయక్ కుర్ర విజయ్ మాటూరు మాజీ సర్పంచ్ వాంకు డోత్ పాండు నాయక్ నేనావత్ అశోక్ నాయక్ సపావట్ మోతిలాల్ సభావాత్ బాలు పాతులోతు దత్తు నాయక్ మేరావత్ ముని నాయక్ లావుడియా రాంబాబు సోమ్లా శీను తదితరులు పాల్గొన్నారు

# 'షీ టీం'పై విద్యార్థులకు అవగాహనసదస్సు





కుల్కచర్ల ఎస్ఐ. రాసుల శ్రీశైలం

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎస్పి కోటి రెడ్డి మరియు పరిగి డిఎస్పి కరుణా సాగర్ రెడ్డి ఆదేశానుసారం కేజీబీవీ జూనియర్ కాలేజ్ లో, కుల్కచేర్ల %బా×% శ్రీశైలం సార్ గారి అధ్వర్యం లో మరియు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు, మరియు వికారాబాద్ కళాబృందం అశోక్ సమక్షంలో ఈ అవగాహన కార్యక్రమము నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్ఐ. శ్రీశైలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.1)మహిళ పై జరుగుతున్న నేరాలు.

2) కమ్యూనిటీ పోలిసింగ్.

7)మానవ అక్రమ రవాణా.

8)మద్యపాన నిషేధం.

9)బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు. 10)గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. 11)సైబర్ క్రైమ్స్ 1930 పై అవగాహన.వివిధ అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవి,మరియు అద్యాపక బృందం, విద్యార్థినిలు,షీటీం సభ్యులు మనీషా,శోభ రాణి,కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## చిత్రకారిణి సాగంటి మంజుల కు అరుదైన అవకాశం

-సాలర్ జంగ్ మ్యూజియం లో జరిగే చిత్రకళా ప్రదర్శనలో ఎంపికైన

-హన్మకొండ జిల్లా కు చెందిన సాగంటి మంజుల



**వరంగల్, ఫిబ్రవరి 09**

హన్మకొండ జిల్లా గోపాలపురానికి చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సాగంటి మంజుల ఈనెల 10 నుండి 16 తేదీల వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 50 మంది చిత్రకారులచే సాలర్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ లో జరిగే "మాస్టర్ స్ట్రోక్ 3" చిత్రకళా ప్రదర్శన ఆంధ్రప్రదేశ్ కి చెందిన చిత్రకారులు అంజి అకొండి నిర్వహించే ఈ చిత్రకళా ప్రదర్శన కు ఎంపిక అయ్యారు. ఈ ప్రదర్శన వారం రోజుల పాటు ఉంటుందని, ఈ ప్రదర్శన కు ప్రముఖ సీనియర్ చిత్రకారులు రెండు రాష్ట్రాల నుండి వస్తారని తెలిపారు. ఇప్పటి వరకు మంజుల తన పెయింటింగ్ లతో ఎన్నో పదర్శనలు చేసారు. మంజుల కు చిన్ననాటి నుండే చిత్రకళా మీద ఆసక్తి తో చిత్రకళా లో డిప్లొమా ఇన్ ఫైన్ ఆర్ట్స్, టిటిసి పట్టా పొందారు. వరంగల్ ఎల్బి విద్యా కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తూ.. సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎందరికో శిక్షణను ఇస్తూ.. చిత్రకళకు సేవ చేస్తున్నారు. అంతే కాకుండా కవయిత్రిగా, గాయనిగా ప్రతిభ చూపిస్తూ.. పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ.. ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. తన సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ రెండు నెలలకు ఒకసారి చిత్రకళా పోటీలు నిర్వహిస్తూ.. బహుమతులు అందిస్తూ.. చిత్రకారులను, పిల్లలను ప్రోత్సాహిస్తున్నారు. ఇటీవల పద్మశ్రీ బ్రాహ్మానందం పుట్టినరోజు సందర్భంగా బ్రహ్మానందం పొట్రైట్ ఛాలెంజ్ నిర్వహించి విజేతలకు బ్రహ్మానందం చేతుల మీదుగా అందించి అయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన చిత్రకారులు అంజి అకొండి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ఈ ప్రదర్శనలో ఎంతో మంది సీనియర్ చిత్రకారులు పాల్గొంటున్నారని, అటువంటి ప్రదర్శన లో తనకు అవకాశం రావడం అదృష్టం అని సంతోషాన్ని వ్యక్తం చేసారు.

## నూతన శివాలయానికి మైక్ సెట్ అందజేసిన సరిత రవిందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిదిలోని నూతన శివాలయంలో ఊదరి హరిత వెంకటేశ్ దంపతులు శివ స్వాములకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ శివ స్వాములకు అన్న ప్రసాదాలు మా ద్వార అందించే అవకాశం రావడం అదృష్టంగా బావిస్తున్నామని అన్నారు. అలాగె శివాలయానికి గుజ్జల సరిత రవిందర్ రెడ్డి మైక్ సెట్ విరాళంగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కుక్కల నరసింహా, వీరమల్ల యాదయ్య, శివ స్వాములు, బండి స్వామీ, దోటీ రమేశ్, మధు, సదానందం, శ్రీశైలం, జింక వెంకటేశం, రవితేజ,సుర్వి నరసింహా, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కి నాయక్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, చౌడపూర్ మండల పరిధిలోని, లింగంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో విక్కినాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు మరియు కానిస్టేబుల్ అభ్యర్థులను పోస్టింగ్ లు వెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు ప్రియాంక గాంధీ నిరుద్యోగాలకు నిరుద్యోగ భృతి రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం వచ్చేవరకు నాలుగు నెలలకు 4,000 వేల రూపాయలను నిరుద్యోగ అభివృద్ధిని అందజేయడం జరుగుతుందని వారు హామీ ఇవ్వడం జరిగింది, కనుక ఈ యొక్క నిరుద్యోగ అభివృద్ధిని నిరుద్యోగులకు ఈ బడ్జెట్ సమావేశంలో కేటాయించాలని కోరుకుంటున్నారు అలాగే డీఎస్సీ నోటిఫికేషన్ త్వరగా చేపట్టాలని ఈ యొక్క సమావేశాల్లో దానిపై ప్రకటన చేయాలని కోరుకుంటున్నాను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై బడ్జెట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విన్నపం చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కీ నాయక్ అన్నారు మరియు విద్యార్థులు నిరుద్యోగులకు మా యొక్క భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు ఎల్లప్పుడు అండగా ఉంటారని వారు వ్యక్తం చేశారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా అధ్యక్షులు శేష రావు

**కుల్కచర్ల,ప్రజా గొంతుక, (ఘంటసాల పెంటయ్య):**



వికారాబాద్ జిల్లా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండరును ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శేష రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ అడ్వైజర్ కె. బాలచందర్,గౌరవ అధ్యక్షులు.. విక్రంసింగ్,రాంపూర్ పాఠశాల అధ్యాపకులు అరవింద్, కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, చందర్, పాండు, హరిప్రసాద్, బాలమణి, బాల్ రాజు, ఘంటసాల పెంటయ్య, బాల్య, హన్మ్య,పురుషోత్తం,రాజా, రాము తదితరులు ఉన్నారు.

# డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ఆశా ల ధర్నా

-ఆశా వర్కర్లకు రెండు నెలల పెండింగ్ పారితోషకాలు చెల్లించాలి

-సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



**ప్రజా గొంతుక వరంగల్, ఫిబ్రవరి 09**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెండు నెలల పారితోషికలు ఇవ్వాలని రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయ%శీ% ముందు ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించడం జరిగింది. రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఏఎన్సి టార్గెట్లను ఎత్తివేయాలని ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ.. మూడు గంటల పాటు ధర్నా చేశారు.

ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషికాలు ఇంకా రాలేదు. గతంలో ప్రతీ నెల 2వ తేదీన పారితోషికాలు ఆశా వర్కర్ల అకౌంట్ లో పడేవి కానీ, ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశా వర్కర్లకు నేటికీ పారితోషికాలు అకౌంట్ లో పడలేదు. పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబం అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితికి ఆశా వర్కర్లు వచ్చిందన్నారు. 18 సంవత్సరాల నుండి ఆశ వర్కర్లుగా పనిచేస్తున్న వీరంతా.. మహిళలు, బడుగు బలహీన వర్గానికి చెందిన వారు. వీరికి నేటికీ కనీస వేతనం ఇవ్వడం లేదు, ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషికాలు మాత్రమే, ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని రాగుల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి 2 నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారితోషికం లేని అభయ హస్తం, మహాలక్ష్మి తదితర అదనపు పనులను ఆశాలతో చేయించకూడదనీ సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి,

సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను రూ. 18000/- లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలి. ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలి. టీబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయాలి. ఆశాలను ప్రసూతి సెలవుల పైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలి. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలి. ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును ఏవో కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యాకూబీ, రజిత, శ్రీవాణి, రమ, పద్మ, శోభ, శ్వేత, పుతిలి గంగ, జమున, నవమని తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

-2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మీక గ్రామీణ బందును జయప్రదం చేద్దాం

-ఓఎస్ జెఏసి అధ్యక్షుడు పుల్ల రమేష్

వరంగల్, ఫిబ్రవరి 09



మహానగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఓఎస్ జెఏసి ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓఎస్ జెఏసి అధ్యక్షుడు పుల్ల రమేష్, మరియు గ్రేటర్ మున్సిపల్ సంఘం అధ్యక్షుడు పాశం రవి యాదవ్, ఏక్ సుధాకర్, పాల్గొని మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుంది. భారతదేశంలో సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల సరుకల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా నరేంద్ర మోడీ ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ కూరగాయలు ధరలు పెరుగుతున్న వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్ లో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ కార్మిక, కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నది అయినా 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్ లో ఇచ్చిన కనీస మద్దతు ధర నేటికీ నెరవేరలేదు వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని అన్నారు. విద్యా వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుంది. ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ.. ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నది. పౌరుల ప్రాథమిక హక్కులను పాతర వేసిన పరిస్థితి ఉంది. ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్ష లాంటి సమస్యలు భారతదేశంలో విపరీతంగా పెరిగాయని 10 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర సర్కారు ప్రభుత్వ రంగ సంస్థలను మౌలిక వసతులను లూటీ చేస్తూ.. భారతదేశన్ని అప్పుల పాలు చేస్తూ.. ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని పేదరికంలో నెట్టేస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ.. కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను తిరగదు కార్మికుల పొట్టను కొట్టే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకోసమే ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఈ జిల్లాలో యావత్ కార్మిక వర్గం పాల్గొని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదృతం చేయాలని 2024 ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త కార్మిక గ్రామీణ బందును విజయవంతం చేయాలని వరంగల్ మునిసిపల్ ఓఎస్ జేఏసి పిలుపునిచ్చది. ఈ కార్యక్రమంలో పడాల రామ్మూర్తి, దాస్, రాజు, సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మోసెస్ ఆనంద్ కుమార్ కోసం "క్రీస్తు సువార్త మహా సభలో పాస్టర్ల ప్రార్ధనలు"






-సమాజంలో మంచి పేరు పాఖ్యాతలు కలిగిన వ్యక్తి మోసెస్ అనంద్ కుమార్

-వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మోసెస్ అనంద్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలి

-తెలంగాణ రాష్ట 9వ వార్షిక క్రీస్తు సువార్త మహా సభలో రాష్ట ఫెలోషిప్ కమిటీ సభ్యుల డిమాండ్

**వరంగల్, ఫిబ్రవరి 09:**

30 సంవత్సరాముల నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ.. సమాజానికి నిరంతరం సేవ చేస్తూ.. మంచి పేరు పాఖ్యాతలు పొందిన నాయకుడు మోసెస్ అనంద్ కుమార్ అని తెలంగాణ పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా ఆలేరు 163 జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన తెలంగాణ రాష్ట్ర 9వ వార్షిక క్రీస్తు సువార్త మహా సభలు గత కొన్ని రోజుల నుంచి రాష్ట్ర పాస్టర్స్ అధ్యక్షుడు ఎం అహరున్, జనరల్ సెక్రెటరీ కెఎం సాంసోన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ వార్షిక సభలకు రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ సభ్యులు సెయింట్ పాల్స్ స్కూల్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కో-ఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ మోసెస్ అనంద్ కుమార్ ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ కెఎం సంసోను మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపతుడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తున్న మోసెస్ ఆనంద్ కుమార్ కు ఈ సారి తప్పకుండ వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని మంత్రులు కొండా సురేఖ, సీతక్క లకు మరియు మంత్రి వర్గాన్ని ఈ వేదికపై నుంచి కోరుతునట్లు తెలిపారు. క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని ఆనాడు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పోరాటం చేసిన వ్యక్తి ఆనంద్ కుమార్ అని క్రైస్తవులకు అండగా ఉంటున్న వీరికి ప్రభువు ఆశీస్సులు వాళ్లకు ఎల్లవేళలా ఉంటాయని, ఆయన పోరాట సేవలు మరువలేవని వారు కొనియాడారు. అనంతరం రాష్ట్ర పాస్టర్స్ కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్ కు ఎంపీ టికెట్ రావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ మోసెస్ అనంద్ కుమార్ మాట్లాడుతూ.. క్రైస్తవుల మద్దతు ఉన్నంత వరకు మీ పక్షాన పోరాడడానికి ఎంతవరకైనా సిద్ధంగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందే వరకు అహర్నిశలు కృషి చేస్తానని, ప్రభు ఆశీస్సులతో పార్లమెంట్ టికెట్ వస్తే, మన గొంతును పార్లమెంట్లో విప్పి మన హక్కులను కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వైస్ ప్రెసిడెంట్ ఆమోస్, ఫెజీరార్ పీ రుబెన్ మరియు అన్ని జిల్లాల పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకు బిజెపి పట్టం

-మోదీ చొరవతో భారత రత్న అవార్డు
-పీవీ సేవల్ని పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్
-ఆయనకు అత్యున్నత పురస్కారం కట్టబెట్టిన బిజెపి ప్రభుత్వం
-పూర్తి పారదర్శకంగా పని చేస్తున్న కేంద్రంలోని బిజెపి సర్కార్
- లక్నేపల్లి పీవీ స్మారక మందిరంలో ఘన నివాళులు
-బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్, ఫిబ్రవరి 09**

దివంగత మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు ను కాంగ్రెస్ పార్టీ విస్మరించినా, ఆయన సేవల్ని గుర్తించి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు ప్రకటించి సమున్నతన స్థానం కల్పించిందని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.

పీవీ కి భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం పివి నరసింహ రావు జన్మస్థలం వారి స్మారక మందిరం, లక్నేపల్లి గ్రామంలో రవికుమార్ ఆధ్వర్యంలో పివి విగ్రహానికి పూలమాల వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. పీవీ భారత రత్నకు ఎంపిక కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. తెలంగాణ ముద్దు బిడ్డ.. దేశ క్లిష్ట పరిస్థితి లు ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యత లు చేపట్టి అభివృద్ధి దిశగా నడిపించిన మహానీయుడు పీవీ అని కొనియాడారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ.. అయన సేవల్ని గుర్తించలేదని ఆరోపించారు. ఆయన చనిపోతే కనీసం అయన కోసం ఢిల్లీ లో స్మృతి వనం కూడా నిర్మించ లేదని మండి పడ్డారు. ఆయన చనిపోయిన సమయంలో కూడా కాంగ్రెస్ అధిష్టానం సరైన రీతిలో స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేడు కేంద్రం లోని ప్రదాని నరేందర్ మోది ప్రభుత్వం మన తెలంగాణ బిడ్డకు అత్యున్నత పురస్కారం ఇచ్చి గౌరవించడం ఆనందంగా ఉందని రవికుమార్ తెలిపారు. ఏనాడూ.. కూడా తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ నేతలు పీవీ కి భారత రత్న ఇవ్వాలని పోరాడిన సందర్భం లేదని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి హెూదాలో.. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ పురోగతికి పీవీ పునాదులు వేసినా, జీవితాంతం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ.. పార్టీ సాధారణ కార్యకర్త నుంచి



దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించినా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, వారి కుటుంబ సభ్యులు ఏనాడూ పీవీ ని పట్టించుకోలేదని మండిపడ్డారు.

పైగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు పీవీ నరసింహారావు పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. తుదిశ్వాస విడిచిన తర్వాత కూడా పార్టీ కార్యాలయంలోకి పార్థివదేహాన్ని రానీయకుండా దారుణంగా అవమానించిందని వాపోయారు. పీవీ కి భారత రత్న ఇవ్వడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, ఏమేరకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు గంట రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వడ్డపల్లి నరసింహ రాములు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు రాణా ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, శక్తి కేంద్ర ఇన్చార్జి బుసాని సుదర్శన్, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకటేశ్వర్లు మరియు కౌన్సిలర్లు, బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరిత వాతావరణంలో చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

శాస్త్రీయ విజ్ఞాన ప్రచారం,మూఢ విశ్వాసాల నిర్మూలన కొరకు జనవిజ్ఞాన వేదిక నిరంతరం కృషిచేస్తున్నదని జాతీయ పోషకాహార సంస్థ డైరెక్టర్ శశికిరణ్ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలో 3 రోజులపాటు నిర్వహించనున్న చెకుముకి సైన్స్ రాష్ట్ర స్థాయి పోటీల ప్రారంభసమావేశం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయా వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ డైరెక్టర్ శశికిరణ్ హాజరై మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి ద్వారా మాత్రమే జాతి భవిష్యత్తు ఆధారపడుతుందని,విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పర్చుకోవాలని నేర్చుకున్న విషయాలను నిత్యజీవితంలో అనుసరించాలని కోరారు.అంతకు ముందు మేజిషన్ చంద్రయ్య ఇసుక లో నీళ్లు పోయడం ద్వారా విజ్ఞాన జ్యోతి ని వెలిగించి అందరిని ఆశ్చర్యంలో ముంచారు.ఈ కార్యక్రమంలో మరో అతిధి డీసీపీ సీతారాం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజంలో మూఢవిశ్వాసాల నిర్మూలన కొరకు విశేష కృషిచేస్తున్నదని,రాష్ట్రస్థాయిలో పోటీలు జనగామ లో నిర్వహించడం ఆనందకరమని అన్నారు.అతిధిగా హాజరైన కల్నల్. మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ సైన్యం లోకూడా సైన్స్ వినియోగం ద్వారా చాలా దేశాలు ముందు దశలో ఉన్నాయని,పిల్లలు సైన్స్ ద్వారా మాత్రమే అభివృద్ధి సాధిస్తారని తెలిపారు.జనగామ జిల్లా విద్యాశాకాధికారి కె.రాము మాట్లాడుతూ పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తి ని పెంచడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని,విద్యార్థులు నిరంతరం శాస్త్రీయ దృక్పధాన్నికలిగివుండాలని కోరారు.ప్రారంభ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్,జనగామ జిల్లా జె.వి.వి అధ్యక్షులు ,ప్ర.కార్యదర్శులు మర్రెడ్డి,రవీందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామచంద్రయ్య,ప్రొఫెసర్ లక్ష్మరెడ్డి,ప్రొఫెసర్ బి.వి.రెడ్డి,జిల్లా సైన్స్ ఆఫీసర్ రఘునందన్,శ్రీనివాస రావు,రాజా,చంద్రశేఖర్ రావు,బాల్ రాజు ,లక్ష్మణ్ ,శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులను అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి.....**

విద్యార్థులను అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రుల వైఫల్యం ఉందని,ఎప్పుడు చదువు ,చదువు అంటున్నారు కానీ పిల్లల అభిరుచులను తెలుసుకునే ఓపిక ,టైం లేకుండా పోతుందని పిల్లలకు తల్లిదండ్రులు మార్గదర్శులుగా ఉండాలని బాల సాహిత్య రచయిత,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత చొక్కాపు వెంకట రమణ అన్నారు.ప్రతి దానికీ పిల్లలను నిందించడానికి చూస్తామే కానీ తల్లిదండ్రులుగా మనం ఎలా ఉంటే వారు అలా అనుసరిస్తారని అన్నారు.పిల్లల మీద అనేక పరిశోధనలు చేసి అనేక పుస్తకాలు రచించానని,టీచర్స్ కూడా విద్యార్థికి అనుగుణంగా వారి అభిరుచులకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు.

# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- ఏడుపాయలను టూరిజం గా ఏర్పాటు చేస్తా
- మాసశివరాత్రి పండుగ రోజు ముఖ్యమంత్రిని తీసుకువస్తా
-మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని... ఏడుపాయల వన దుర్గమాతా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పాడిపంటలతో పాటు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నానని మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకోని సాయంత్రం ఏడుపాయల వనదుర్గభవాని మాతను కుటుంభ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి తరహాలో మెదక్ ఏడుపాయల దుర్గమాత దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని, వచ్చే మాసశివరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఉప్పల రాజేశ్ దంపతులతో పాటు పాపన్నపేట మండల కాంగ్రెస్ నాయులు, ఎల్లాపూర్ సర్పంచ్ పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట ఎంపిపి చందనా ప్రశాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్, బొజ్జ పవన్ లతో పాటు ఆలయ ఇ.ఓ. మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

నీటి కోసం బోరు ను ప్రారంభించిన మైనంపల్లి

మెదక్ పట్టణంలోని పెద్దబజార్ లోని పుచ్చకాయల గడ్డ సమీపంలోని గట్టమ్మ



దేవాలయం వీధిలో నీటిసమస్య తీవ్రతరంగా ఉందని ఎన్నికల సమయంలో ఆయన దృష్టికి తీసుకురాగా శుక్రవారం బోరుమోటార్ కు కొబ్బరికాయ కొట్టి బోరును వేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ లు దాయర లింగం, ఆవారి శేకర్, ఉప్పల మల్లేశం, మున్నా, అహ్మద్, తాహేర్, బోంబాయి ఆరీఫ్, సాధిక్, పరుశురాం లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# దీక్షకుంట ముదిగొండలో వ్యవసాయ పరిశోధన

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:

వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో ఉన్న దీక్షకుంట మరియు ముదిగొండ వరి పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన , వరంగల్ శాస్త్రవేత్తలు డిఆర్జి వీరన్న, డి ఆర్ బి . సతీష్ చంద్ర, డి అర్ డి. వీరన్న, ఎస్ ఏం టి . అశ్విని, మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎ.నాగరాజు వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.అరుణ్ కుమార్, సందర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో యాసంగి వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కొడు (గొట్టాలు) ఆశించినట్లు గుర్తించారు మొగి పురుగు నివారణకు నాట్లు వేసిన 15-20 రోజులు లోపు ఉన్న పొలాల్లో, గులికలు కార్బోఫ్యూరాన్ 3%+% ఏకరానికి 10కిలోలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4%+% 4 కీలోలు, లేదా క్లోరాన్ ట్రనిలిప్రోల్ 0.4 %+% 4 కీలోలు, లింగకర్శక బుట్టలు ఏకారనికి 4 దీపపు ఏరలను అమర్చుకోవాలనీ



చౌడు సమస్య ఉన్న పొలాల్లో రెండోవ దఫా పైపాటుగ యూరియాతో పాటు 100 గ్రా. %ఝతీఎవఅఝఓఅఎ ఝఅఎశీఓవఎ% మిశ్రమాన్ని చల్లుకోవాలని సూచించారు

పొలాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని యూరియాను అధిక మోతాదులో వాడకూడదని సూచించారు. నీరు నిల్వ ఉండి పాకురు ఉన్న పొలాల్లో వేరుకుల్లు మరియు కింది ఆకులు ఎండి పోయినట్లు అయితే , నివారణకు 10కిలోల యూరియా లో 150 గ్రా. స్ప్రింట్ ను కలిపి చల్లుకోవాలని సూచించారు. పొలాల్లో జింక్ లోప సవరణకు 2 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని. కొంత మంది రైతుల పొలాల్లో అధిక మోతాదు కలుపు మందు పిచికారి చేయడం వలన ఆకుల కొనలు ఎండి పోయినట్లు గుర్తించారు రైతులు మోతాదు మించి కలుపు మందులను వాడకూడదని సూచించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో 3 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికులసమ్మెను విజయవంతం చేయండి



ఏఐటీయూసీ మున్సిపల్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



ప్రజా గొంతుక :రంగారెడ్డి జిల్లా బ్యూరో :

కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున ఫిబ్రవరి 16వ తేదీన దేశంలో ఉన్న కేంద్ర కార్మిక సంఘాలు అన్ని కూడా కలిసి దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను చేపట్టడం జరిగింది ఈ సమ్మెను విజయవంతం చేయాలని బడం పేట మున్సిపల్ కాపీ కార్పొరేషన్ లో కార్మికులతో క ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ మున్సిపల్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, హాజరై కార్మికులతో కలిసి సమ్మెకు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మికులపై దాడి మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి 700 మంది రైతుల చావుకు కారకుడు అయ్యాడని కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానం గా మారుస్తూ జీవోలు తీసుకు వస్తున్నాడని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని 18 డిమాండ్ల పైన ఈ సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులు రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్యూనియన్ దేశవ్యాప్త జరిగే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ రంగం ఉపాధ్యక్షులు మద్దిలేటి ఏఐటియుసి బాలాపూర్ మండల కార్యదర్శి ఎం నరేందర్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల చరశారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కమిటీఅధ్యక్షుడిగా:ఎరుకలి సమ్మయ్య గౌడ్



**పెద్దవంగర, ఫిబ్రవరి 09(ప్రజా గొంతుక )**

గౌడ జన హక్కుల పోరాట సమితి పెద్దవంగర మండల కమిటీ అధ్యక్షుడిగా ఎరుకలి సమ్మయ్య గౌడ్ నియమితులయ్యారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గౌడ జన హక్కుల పోరాట సమితి కమిటీల బలోపేతంలో భాగంగా మండల కమిటీ అధ్యక్షుడిగా సమ్మయ్య గౌడ్ ను నియమిస్తూ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్,గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మండల కమిటీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పొలిట్ బ్యూరో సభ్యులు మూల వెంకటేశ్వర్లు గౌడ్,రాష్ట్ర,జిల్లా కమిటీలకు ధన్యవాదాలు తెలిపారు.కమిటీ ఆదేశాల మేరకు గౌడన్నల అభ్యున్నతి కోసం హక్కుల కోసం కృషి చేస్తూ,పాటుపడతానని తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## టిఆర్టియుటిఎస్ పతాకా ఆవిష్కరణ కార్యక్రమం



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గం పరిగి పట్టణ కేంద్రంలో పిఆర్టియుటీఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలో స్వర్గీయ సామల యాదగిరి జన్మదిన సందర్భంగా సంఘ భవనం ముందు పి ఆర్ టి యు టి ఎస్ పథకం ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ సంఘానికి ఎంతో సేవచేసిన వెంకట్ రెడ్డి బుగ్గరెడ్డి చంద్రయ్య గాళ్లను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ని ఘనంగా సన్మానించడం జరిగింది. వారితో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ పథక ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు సంఘం నిర్వాహమంగా పోరాడుతుందని అందుకోసం కార్యచరణ ప్రణాళికను సంఘం రాష్ట్ర నాయకులు కృషి చేస్తున్నారు అని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి కోసం పనిచేయాలి అని అదేవిధంగా గతంలో ఎన్నో జీవోలు తెచ్చిన విషయం ఉపాధ్యాయులు గుర్తు ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పరిగి పూడూర్ దోమ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కావలి శ్రీశైలం మంచంపల్లి శ్రీనివాస్ ఎండి జాంగిర్ అంజలి ప్రధానోపాధ్యాయులు రామపతి శంకర్ లాల్య వెంకటేశం రాష్ట్ర బాధ్యులు వెంకటయ్య వీరేశం గోపాల్ వెంకటయ్య బుగ్గయ్య కిష్టయ్య యోగ కిష్టయ్య వివిధ మండలాల జిల్లాల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అనంతరావు బాలరాజ్ నిరంజన్ రెడ్డి వెంకటరెడ్డి పాండు ఆదిశంకర్ రవి రఘు శ్రీనివాస్ నజీముద్దీన్ నరసింహారెడ్డి జైపాల్ రెడ్డి శ్రీకాంత్ భీమయ్య రవీందర్ ప్రవీణ్ వీరప్ప వేణుగోపాల్ వీరన్న రాజశేఖర్ సతీష్ నర్సింలు మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,.

# ఏడుపాయల్లో మాఘ అమావాస్య పుణ్య స్నానాలు





పాపన్నపేట,ప్రజా గొంతుక న్యూస్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం.పవిత్ర మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం భక్తి పారవశ్యంతో జనసంద్రంగా మారింది.మంజీర నదిలో సుమారు 60 వేల మంది భక్తులు పవిత్ర మాఘ పుణ్య స్నానాలను ఆచరించారు.మంజీర నదీపాయల్లో,ఘణపురం డ్యామ్,చెక్‌డ్యామ్, స్నానఘట్టాలు,అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని షవర్ బాత్‌లు,జల్లుల ఘాట్‌లు భక్తజన సందడిగా మారాయి. సుప్రభాత సేవతో మొదలై పంచామృతంతో అమ్మవారికి అభిషేకం,మంగళ వాయిద్య సేవల మధ్య విశేష పూజలు జరిగాయి.అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి అత్యంత సుందరంగా పుష్పాలతో అలంకరించారు. దుర్గామాత అమ్మవారికి తలపై బంగారు కిరీటం,వజ్ర వైడుర్యాలతో తయారు చేసి బంగారు హారాలను మెడలో వేసి, ముక్కుపోగు ధరింపజేశారు.భారీ విద్యుత్ దీపకాంతుల మధ్య కోటి సూర్యప్రభ కాంతులతో దగదగలాడుతూ అమ్మవారు భక్త జనావళికి అత్యంత సుందరంగా దర్శనమిచ్చింది. క్యూలైన్ల ద్వారా ఆలయ సిబ్బంది భక్తులను లోనికి పంపించి దర్శనాన్ని సులభతరం చేశారు.అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం,బోనాలను తలనీలాలు,కొబ్బరికాయలు, ఆలయంలో తొట్టెళ్లను సమర్పించారు. మహిళా భక్తులు భారీ బోనాల ఉరేగింపుగా వాటి ముందు డప్పుచప్పుల మధ్య లయబద్ధంగా న్యాటం చేస్తూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా దుర్గామాత అమ్మ ఆలయం వైపు సాగిపోతున్న దృశ్యాలు భక్తులను ఆకర్షించారు.భక్తులు మేకలు,గొర్రెలు, కోళ్లను బలిచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. సంతానం కలగాలని కొందరు భక్తులు అమ్మవారి సన్నిదిలో గల సంతాన గుండంలో దంపతులు పుణ్య స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో కొబ్బరికాయలు, తొట్టెళ్లను కట్టారు.ప్రకృతి రమణీయతకు అలవాలమైన ఘణపురం డ్యామ్,గలగలపారే మంజీర సెలయేరు,ప్రకృతి సిద్దమైన పచ్చదనం,చెక్ డ్యామ్‌లు,రేణుకా ఆలయం,మునిపుట్ట, శివాలయం,గణపతి ఆలయాలను సందర్శించి ఏడుపాయల ప్రకృతి అందాలను ఆస్వాదించారు.తాగునీటి సరఫరా,ఉచిత అన్నదానం,హెల్త్‌క్యాంప్ ఏర్పాటు చేయగా సుమారు వంద మంది భక్తులు వైద్య శిబిరంలో చికిత్సలు పొందారు. డిఎం హెచ్ వో చందు నాయక్ వైద్య శిబిరాలను సందర్శించారు.ఏడుపాయల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మెదక్ డిఎస్పీ ఫణిందర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ఆలయ ఈఓ పి.మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు తమతమ సేవలందించారు.వనదుర్గామాతను శుక్రవారం నాడు భారాస నాయకులు యం.దేవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో మోహన్ రెడ్డి,చైర్మన్ బాలగౌడ్ ఆలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



-: ఆర్.డి.ఓ మురళీ కృష్ణ

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆర్.డి.ఓ మురళీకృష్ణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంతోపాటు బొంతగట్టు నాగారం, బొత్తల పర్రె, మరియాపురం గ్రామాల్లో పర్యటించారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీపై గ్యాస్ అందించడానికి అధికారులు చేస్తున్న నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిష్టయ్య, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, మాధవి, రాజు తదితరులు పాల్గొన్నారు

## 3వ డివిజన్ లోని సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం



-3వ డివిజన్ లోని బాధితుల వినతి ని వెంటనే స్పందించిన

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, ఫిబ్రవరి 09**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ ములుగు రోడ్డు హనుమాన్ జంక్షన్ (కెఎస్ లక్ష్మీకాంత్ )కాలనీలో ఇటీవల వర్ధన్నపేట శాసనసభ్యుడు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు కాలనీలో పర్యటించగా వారు కాలనీ సమస్యలను ఎమ్మెల్యే కు కాలనీ కమిటీ సభ్యులు విన్నపించి మిషన్ భగీరథ వాటర్ (మంచి నీళ్లు) సరిగా రావడం లేదని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అధికారులను కాలనీకి పంపించి సత్వరమే ఆ సమస్య మీద యుద్ధ ప్రాతికతన సమస్యను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించగా అధికారులు వెంటనే స్పందించి కాలనీ కమిటీ సభ్యులతో చర్చించి సత్వరమే పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది.

# రాపోల్ గ్రామంలో సమస్యలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ

కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి మండల పరిధిలోని రాపోల్ గ్రామానికి కొత్తగా వచ్చిన స్పెషలాఫీసర్ ప్రత్యేక అధికారి రామకృష్ణ శుక్రవారం నాడు గ్రామాన్ని పరిశీలించారు వారితోపాటు గ్రామ కార్యదర్శి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ ఎంపీటీసీ రవి సాగర్ గ్రామ ఉపాధ్యక్షుడు రాకేష్ పిఎస్సిఎస్ డైరెక్టర్ రవికుమార్ కలిసి గ్రామంలో మొత్తం ప్రతి వార్డు గల్లి గల్లి తిరిగి ప్రజల సమస్యలు అడిగి వారి సమస్యలను తెలుసుకొని కాలనీలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సమస్యలు తెలుసుకుంటూ గ్రామం పరిశుభ్రతగా ఉండాలని ఎలాంటి సమస్యలు లేకుండా రాపోలు గ్రామం అభివృద్ధి బాటలో అన్ని గ్రామాల కన్నా ఆదర్శంగా ఉండే విధంగా ఉంచాలని కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల కోసం ఉన్నదని పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల అభివృద్ధి పనులు వేగవంతం జరుగుతున్న సందర్భంగా రాపోల్ గ్రామం కూడా అందరికంటే అత్యున్నత స్థాయిలో ముందుకు ఉంచాలని పేదరికం పోయే విధంగా గ్రామాన్ని అత్యధికంగా అభివృద్ధి స్థాయిలో ఉంచేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిగి నియోజకవర్గం లోని అభివృద్ధి



చేసేందుకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అధికారులకు ఎల్లప్పుడూ సహకరించాలని వారు తెలపడం జరిగింది.

## ఎస్ఎంసి వారి క్షేత్ర ప్రదర్శన





ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో ప్రముఖ ఎఫ్ ఎం సి కంపెనీ వారు క్షేత్ర ప్రదర్శన ను శుక్రవారం రోజు నిర్వహించడం జరిగింది. బోల్లోనీపల్లి లో మండల కుమారస్వామి అనే రైతు తన మొక్కజొన్న పంటకు ఎస్ఎంసి కంపెనీ వారి కొరజిన్, పెర్టేరా వాడడం వల్ల ఫలితాలను బొల్లోనిపల్లి చుట్టుపక్కల గ్రామాల రైతులను తీసుకువచ్చి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసి కంపెనీ ప్రతినిధులు డివిజనల్ మేనేజర్ త్రిలోచన్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ మని చందర్, స్థానిక ప్రతినిధి రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టం పల్లి తండా ను సందర్శించిన వైద్య బృందం





ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలంలోని కిష్టం పల్లి తండా లో డెంగు జ్వరం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబుపేట వైద్యుడు డాక్టర్ నరేష్ చంద్ర,ఆదేశానుసారంగా

జ్వరం వచ్చిన నందిని ఇంటికి వెళ్ళి నందిని తన ఇంటి పరిసరాల ను సందర్శించిన వైద్య బృందం.డెంగ్యూ విజృంభించకుండా తండాలో ఏఎల్ఓ (ఆంటీ లార్వా ఆపరేషన్ చేపట్టారు) ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటి లోపల నీరు నిలువ ఉండి దోమ లార్వాలు ఉన్నటువంటి నీటిని తొలగించారు. డెంగ్యూ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఎవరికైనా జ్వరం వచ్చిన వారు ఉంటే వెంబడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని గ్రామస్థులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాములు,ఎంపీహెచ్ఈఓ కే.శరభలింగం,హెల్త్ అసిస్టెంట్ ఇందిర,స్థానిక ఏఎన్ఎం,మరియు గ్రామ పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్కాపూర్ పల్లె దావఖానాకు ఎంక్వాస్ జాతీయ గుర్తింపు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్:



రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానకు జాతీయ నాణ్యత ప్రమాణాలకు గుర్తింపు లభించిందనీ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జనవరి మాసంలో పల్లె దవాఖానలో అందుతున్న ఐదు విభాగాల సేవలను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం పరిశీలించి , రికార్డులను తనిఖీ చేసింది. పలు విభాగాలు మార్కులు కేటాయించి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు దృవీకరణ పత్రం అందజేసింది. ఏటా మూడేళ్లపాటు దవాఖానకు ప్రోత్సాహక నిధులు అందనున్నాయిఈ సందర్భంగా వైద్య సిబ్బందిని జిల్లా వైద్యాధికారులను , గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు అభినందించారు

## వనపర్తిలోని జర్నలిస్టులకు అన్యాయం చెయ్యొద్దు వనపర్తి వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా....

వనపర్తి జిల్లా కేంద్రం వనపర్తి పట్టణంలోని పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో మొదటి విడతగా శ్రీనివాసపురం శివారులో ప్రభుత్వ భూమి లో ప్లాట్లు వేసి జర్నలిస్టులకు మాజీ మంత్రి చేతుల మీదుగా మాజీ తాసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు డిప్పు ద్వారా ఎంపికైన ప్లాట్ల పట్టాలు అందజేశారు పట్టాలు అందుకున్న మొదటి విడత జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు ఈ క్రమంలో ప్రస్తుత అధికారులు వనపర్తి జర్నలిస్టులకు ఏలాంటి ప్లాట్లు ఇవ్వబడలేదని ఇది ప్రభుత్వ భూమి అని స్వాదినపరుచుకుంటూ బోర్డులు ఏర్పాటు చేశారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్న వనపర్తి వర్కింగ్ జర్నలిస్టులు అధికారులే పట్టాల పంపిణీ చేస్తారు అదే అధికారులు అసలు మీకు ప్లాట్లు ఇవ్వలేదని వాటిని రద్దు చేస్తారు నిత్యం వార్తా సమాచారాలు సేకరిస్తూ ప్రజల వైపు మద్దతు తెలుపుతూ ప్రతి అంశంపై స్పందిస్తూ వాస్తవాలను వెలుగులో కీ తీసుకొస్తూ పనిచేస్తున్న సంస్థలలో జీతాలు లేకున్నా తమ సొంత ఖర్చులతో తిరుగుతూ ఎన్ని అవమానాలు దూషణలు ఎందరో భయభ్రాంతులకు గురిచేసిన అవేవీ లెక్కచేయకుండా తమ కుటుంబాలకు కూడా సమయం కేటాయించకుండా నిత్యం సమస్యల పట్ల పోరాటం చేస్తూ సమాజంలో ఒక బాధ్యతగల జర్నలిస్టులుగా గుర్తింపు పొందిన వారు ఎందరో ఉన్నారు ఇవేవీ ఆలోచించకుండా కనీసం సమాజంలో నాలుగో స్తంభంగా ముఖ్య పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులను గుర్తించకుండా అవమానపాలు చేస్తూ జీవోల పేరుతో మభ్యపెడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్న ఇదంతాచూసి చూడనట్టుంటున్న అధికార యంత్రం ఇప్పటికైనా వనపర్తి లోని వర్కింగ్ జర్నలిస్టులు గా ఉన్న వారందరిని గుర్తించి సరైన స్థలంలో ప్లాట్లు కేటాయించి జర్నలిస్టులకు తగిన గౌరవంగా ప్లాట్ల పట్టాల పంపిణీ చేయాలని ఇచ్చిన వారిలో అర్హులైన వారికి అన్యాయం చేయొద్దని తీవ్రంగా ఖండిస్తున్న వనపర్తి వర్కింగ్ జర్నలిస్టులు పై ఏ విధమైన వివక్షత చూపకుండా వనపర్తి లోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అధికార ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరుతున్న వనపర్తి వర్కింగ్ జర్నలిస్టులు

## ధ్యానం పై గ్రామల్లో అవగాహన కార్యక్రమం



ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ పరిగి మండల పరిధిలోని యాబాజిగూడ తొండపల్లి చిట్యాల సైదుపల్లి రాపోలు గ్రామాలలో ధ్యానం పై ప్రజలకు అవగాహన శిక్షణ ఇచ్చారు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి జన ప్రచారకర్త రామచంద్రయ్య ఆధ్వర్యంలో ధ్యానం వల్ల పొందే లాభాల గురించి ప్రజలకు వివరించారు నిత్యజీవితంలో ఎదుర్కొనే ఒత్తిడితో వచ్చేటటువంటి బీపీ షుగర్ గుండె జబ్బులను ధ్యానం ద్వారా నివారించుకోవచ్చని వారు పేర్కొన్నారు ప్రస్తుతం శరీరంలో ఉండే అనేక రుగ్మతలను ధ్యానం ద్వారా నయం చేసుకోవచ్చని వారు అన్నారు ప్రతిరోజు ధ్యానం చేయడానికి సమయం కేటాయించాలని వారు సూచించారు ఆహారపు అలవాట్లలో కూడా మార్పు చేసుకునే విటమిన్ ల ప్రోటీన్లు అధికంగా ఉన్న శాఖాహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు మాంసాహారం కంటే శాఖాహారంలో మూడు రెట్ల శక్తి ఎక్కువగా ఉంటుందని వారు ప్రజలకు వివరించారు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎవరి వయసు ఎంత ఉంటుందో అన్ని నిమిషాలు ఏ సమయంలోనే నైనా సరే ధ్యానం చేసి ఆరోగ్యం పొందాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు నవీన్ బాలకృష్ణారెడ్డి గుండం శైలజ రామచంద్రయ్య ఐనాపూర్ శ్రీనివాస్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సీఐ రఘుపతి రెడ్డిని సన్మానించిన నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక /జనగామ

జనగామ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన రఘుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సత్కరించారు.

## గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ను సదరంగా ఆహ్వానించిన మాజీ సర్పంచ్



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం గోవిందాపురం (ఏ )గ్రామ పంచాయతీ కి స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన( అగ్రికల్చరల్ ఆఫీసర్ ) ఏఓ సరితా మెడమ్ కు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు బాగం శ్రీనువాసరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆదరించి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చెపట్టడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్గా వచ్చిన సరిత మేడం కూడా గ్రామ సమస్యలు పరిష్కరిస్తు అభివృద్ధి పనులు చేయాలని సరితా మెడమ్ కు గ్రామ ప్రజలు సహకారం అందించలని గ్రామ అభివృద్ధి కొరకు నా వంతు సహయ సహకాలు ఉంటాయి అని బాగం శ్రీనువాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన ఏఓ సరితాకు మాజీ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు గ్రామ పెద్దలు బాగం పాపారావు మెదరమెట్ల రాజారావు వక్కంతుల నారయణరావు బాగం మధుసూదనరావు కావురి వెంకట్రావు కావురి శంకర్రావు కావురి జానర్ధనరావు బాగం నాగేశ్వరరావు గుండపనేని బాబు షేక్ రంజాన్ వడ్డే బోయిన ఉపేంద్ర అంగన్వాడీ టీచర్లు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఇన్చార్జ్ సెక్రెటరీ పరుశురాం గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కు పెద్ద పెల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి




ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 9

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాతీయ కాంగ్రెస్ వర్కర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సందీప్ పెద్దపల్లి పార్లమెంటు న్యాయ యాత్రలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న కార్మికులను కలిసి వారితో ఆత్మీయంగా ముచ్చటించడం జరిగింది.ఆ తర్వాత రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ రాజీవ్ చౌక్ లో కూరగాయల మార్కెట్ దుకాణ సముదాయములను కలిసి ముచ్చటించటం జరిగింది. ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారులు తాము ఓపెన్ ప్లేస్ లో కూరగాయలు అమ్ముకుంటున్నామని దాని వల్ల ఆవులు గేదెలు బాగా లోపలికి వచ్చి ఇబ్బంది పెడుతున్నాయని వారికి ఒక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని విన్నవించడం జరిగింది. దీనికి బదులుగా టిక్కెట్ వచ్చి ఎంపీగా గెలిస్తే ఖచ్చితంగా తమరి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఆ తర్వాత %=ఖ% 5 గనిలో కార్మికులను కలిసి వారితో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా కట్కూరి సందీప్ మాట్లాడుతూ కష్టపడ్డ వారికే కాంగ్రెస్ టికెట్ ఇస్తుందని దానికి పూర్తి అర్హత తనకే ఉందని, తప్పకుండా టికెట్ తనకే వస్తుందని కార్మికులు, కర్షకులు ప్రజలు, విద్యార్థులు, మరియు యువత పెద్ద మొత్తంలో తనకు మద్దతు ఇస్తున్నారని కచ్చితంగా భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఐ ఎన్ టి యు సి యూనియన్ డైరీ ఆవిష్కరణ

ప్రజా గొంతుక గద్వాల టౌన్................



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యం లో ఐ ఎన్ టి యు సి డైరీ 2024 ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ శశికళ, జిల్లా డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిద్ధప్ప చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్. ఇర్షాద్, డాక్టర్. రాజు, సూపరింటెంట్ మునిప్రసాద్, ఏ ఎస్ ఓ తిరుమల రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జిల్లా యూనియన్ నాయకులు రామకృష్ణ, సాదిక్, అక్కమ్మ, శ్రీనివాసులు,నాగశేశయ్య, అబ్రహం, చంద్రన్న, హనుమంతు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మౌలా అలీ హజ్రత్ షా ఖలందర్ బాబా దర్గా రహ ఉర్సుఉత్సవాలు





కల్వకుర్తి ఫిబ్రవరి 9 ప్రజా గొంతుక ప్రతినిధి బివి

రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉరుసు ఉత్సవాల నిర్వహిస్తున్నారు.ఉర్సు ఉత్సవాలకు కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తన వంతు గా 5000 వేల రూపాయలు ఉర్సు నిర్వాహక్కులకు అందజేశారు. అనంతరం 3 వ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే అనే విధంగా ప్రతి ఒక్కరూ జీవించాలి. కులాలు మతాలు వేరు కావచ్చు కానీ దేవుడు ఒక్కడే.ప్రతి మత గ్రంథాలు చెబుతున్నది ఒకటేఈ ప్రపంచానికి మూలం దేవుడు. ఒక్కడే కాబట్టి మనమంతా సోదర భావంతో మెలగాలిఅని అన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,

మౌలానా అబ్దుల్ కరీం షా,ఖాద్రీ దర్గా ముతవల్లి,మహ్మద్ అబ్దుల్ నయీం ఖాద్రీ,మహమ్మద్ అబ్దుల్ రహీంషా,ఖాద్రీ ఫవాద్,ఉర్ రెహమాన్ తయేవార్,ఫరూకీ ఇసాక్ అలీ,అలీమ్ హాజీబాబా, జాఫర్, నసీర్,దస్తగిరి,అరిఫ్,మహీబూబ్ చాంద్ పాషా,హాజీ ఖాజా,మైనుద్దీన్,మహ్మద్ అబ్దుల్లా.రాజేందర్ రెడ్డి. కల్వకోలు యాదగిరి. సుధాకర్.తదితరులు పాల్గొన్నారు

## ఆదిశిలా క్షేత్రంలో అమావాస్య పూజలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్:



జోగులాంబ గద్వాల జిల్లా. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదిశిలా క్షేత్రంగా పిలవబడుతున్న మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం అమావాస్య ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి మల్దకల్ మండల కేంద్ర ప్రజలే కాకుండా పరిసర గ్రామాలైన మద్దెల బండ, మద్దెల బండ తాండ, ఎల్కూరు, నాగర్ దొడ్డి, సద్దలోని పల్లి, మంగంపేట, అమరవాయి, పెద్దొడ్డి, బింగి దొడ్డి ,ఎద్దులగూడెం , విఠలాపురం తదితర ప్రాంతాల భక్తులు వీరితో పాటు అటు అయిజ ప్రాంతాల నుంచి ఇటు గద్వాల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి అక్కడ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ ఆలయ ప్రాంగణంలోని ఇతర దశావతారాలతో పాటు శ్రీ ఆంజనేయ స్వామి ,శివాలయం, నాగదేవతలు, తదితర వారిని భక్తులు భక్తితో దర్శించుకున్నారు. ఉదయం నుంచి దేవాలయానికి భక్తులు తరలి రావడం జరిగింది.అమావాస్య ప్రత్యేక పూజల సందర్భంగా సుధాకర్ ఆధ్వర్యంలో నర్తనశాల హరికథా కాలక్షేపాన్ని నిర్వహించగా హార్మోనియం ఆంజనేయులు, తబలా బండలయ్య సహకారం అందించారు. వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ యాజమాన్యం గద్వాల వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వహకులు భక్తుల కు ఇబ్బందులు కలుగకుండా చూశారు.

## చిన్న కొండూరు రోడ్డును వెడల్పు చేయండి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డు ను వెడల్పు చేయాలని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు మునిసిపల్ పాలకవర్గం సభ్యులు , వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, గోపగోని లక్ష్మణ్,ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , దండ అరుణ్ కుమార్, అంతటి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అద్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ , మోగుదాల రమేశ్, మొదలగు వారు కలిసి వినతీ పత్రం అందజేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారించాలి ...



అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు.అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశము నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంభందిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు. రెవెన్యూ రికార్డు ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 124 ఉండగా 71 కేసులకు డబ్బులు చెల్లించినారని, మిగతా 53 కేసులకు సంబంధించి త్వరలో డబ్బులు చెల్లించాలన్నారు. తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పి.లు మహేష్, శ్రీనివాస్ రావు లు, ఎస్.ఈ. ఎన్పిడిసిఎల్., జిల్లా మత్స్య శాఖ అధికారి భాస్కర్, కమిటీ సభ్యులు బొంకూరి మధునయ్య, ఎస్. రాజ్ కుమార్, వై.రాజ్ కుమార్, ఎన్జీవో సభ్యులు కే.రాజగోపాల్. ఎస్.రాజయ్య, రెవెన్యూ సి సెక్షన్ సూపరింటెంట్ ప్రకాష్, షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి శ్రీ. ఎం నాగేశ్వర్, ఏ.ఎస్. డబ్ల్యూ.ఓ- ఎం విజయ పాల్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ బి. రమేష్ బాబు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను పెంచడంలో ఆరోగ్య కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలి......







జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

గర్భిణీ స్త్రీల ఆహారం, వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రతి గ్రామంలో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జిల్లాలో రాబోయే 9 నెలలో సాధారణ ప్రసవాలను పెంచడంలో ఆరోగ్య కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎం,సూపర్వైజర్, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులతో, వైద్య అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని , తల్లి బిడ్డల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని, ముర్రు పాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి అందుతుందని, సీజేరియన్ ఆపరేషన్ ల వల్ల తల్లి ఆరోగ్యం పాడవుతుందని, మన జిల్లాలో సీజేరియన్ ఆపరేషన్ లు గణనీయంగా తగ్గించడంలో ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య అధికారులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.

పెద్దపెల్లి జిల్లాలో ఎ.ఎన్.ఎమ్ లు క్షేత్ర స్థాయిలో గర్భిణి స్త్రీలకు సేవలు అందిస్తున్నారని, గర్భిణి అని తెలియగానే వారిని రికార్డులో, యం.సి.హెచ్ కిట్ వెబ్ సైట్ లో నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని గర్భిణీలు తీసుకునే ఆహారం, వారు చేసే వ్యాయామంపై ఆరోగ్య కార్యకర్తలు ఇక నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిరోజు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పు దాన్యాలు, మాంసం, గుడ్లు, పాలు మొదలైనవి తీసుకునే విధంగా పర్యవేక్షించాలని, అదేవిధంగా వారానికి మూడు రోజులు గ్రామంలో అనుకూలమైన ప్రదేశంలో గర్భిణీ స్త్రీలతో తప్పనిసరిగా వ్యాయామం చేయించాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి వారం నిర్వహించే వ్యాయామం యొక్క అటెండెన్స్ వివరాలు అందజేయాలని, ఎక్కడైతే తక్కువ హాజరు ఉంటుందో ఆ గ్రామంపై వైద్యశాఖ అధికారి, జిల్లా ఉన్నతాధికారులు శ్రద్ధ వహిస్తారని కలెక్టర్ తెలిపారు. సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలు, సాధారణ ప్రసవాలతో వచ్చే లాభాలపై వీడియోలను అందజేస్తామని వాటిని గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా పంపాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు, వైద్య అధికారులు ప్రభుత్వ పాఠశాలలో పర్యటించే సమయంలో ఆడపిల్లలకు పీరియడ్స్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు పోషక లోపం నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నామని, లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా ఆహార నాణ్యత పెరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ఏఎన్ఎంలు, సూపర్వైజర్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు సాధన కమిటీ పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతు




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు ముసలి సతీష్

చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు సాధన కమిటీ చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం చేస్తే ఏ సమస్య అయినా పరిష్కారం కాక తప్పదని దళిత బంధు సాధన కోసం పోరాట రూపాన్ని ఎంచుకున్న కమిటీ నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలియజేశారు అనగారిన వర్గాల అభ్యున్నత కోసం అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా మాజీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ దళిత బంధు పథకాన్ని ఏర్పాటు చేసిందని మొదటి దఫగా అర్హులను ఎంపిక చేసి దళిత బంధుని మంజూరు చేసిందని అన్నారు అనంతరం ఈ ప్రాంతంలోని ప్రజలు అందరికీ దళిత బందు వస్తుందని భావించి నమ్మారు మా జీవితాలు బాగుపడతాయని ఆశపడ్డారు ఈ ఆశను అదునుగా చేసుకొని ప్రభుత్వ పదకమైన దళిత బందును ఇప్పిస్తామంటూ కొంతమంది ఈ నిరుపేదలైన దళితుల దగ్గర నుంచి లక్షల రూపాయలు దండుకున్నారు నూతన ప్రభుత్వం ఏర్పాటు అయ్యేసరికి ప్రభుత్వం మారేసరికి దళిత బంధు వస్తుందో రాదో అనేటువంటి భయాందోళనకి ప్రజలు గురయ్యారు రెక్కల కష్టంతో తిని తినక సంపాదించుకున్న డబ్బులను అప్పు సప్పు చేసి వడ్డీలకు తెచ్చిన డబ్బులను దళిత బందు కోసం వెచ్చించి మోసపోయామని బాధతో రాష్ట్రంలో అక్కడక్కడ దళిత బందు కారణంగా ఆత్మహత్యలు చేసుకున్నారు ప్రభుత్వ పథకమైన దళిత బంధు పై డబ్బులు దండుకున్న విషయంపై తక్షణమే అధికారులు విచారణ జరిపి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలి.

# నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలి.....



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్ళి వివరాలను సవరించాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం పెద్దపల్లిలోని 13వ వార్డులో జరుగుతున్న మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమం లో తీసుకున్న దరఖాస్తులలో వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా క్షేత్రస్థాయి ధ్రువీకరణ పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలను సేకరించాలని, అర్హులందరికీ ప్రభుత్వ పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, 13వ వార్డు కౌన్సిలర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన రామగిరి ఎంపీఓ సరెండర్ ...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**



**విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిధుల వినియోగం సరిగ్గా చేయనందున , ప్రోటోకాల్ నిబంధనలు పాటించని రామగిరి ఎంపిఓ కే.భాస్కర్ ను పంచాయతీ రాజ్ శాఖ సంచాలకులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సరెండర్ చేశారు.**

**రామగిరి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.భాస్కర్ ను వెంకట్రావుపల్లి గ్రామానికి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన సమయంలో మాజీ ఎంపీటీసీ బి.శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన విచారణలో రూ.4,05,396/- అభ్యంతరకర ఖర్చులు , రూ.15,045/- నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు చేసినట్లు గమనించడం జరిగింది.**

**నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు చేసిన రూ.15,045/- లను చలాన్ రూపంలో గ్రామ పంచాయతీకి తిరిగి చెల్లించడం జరిగింది. మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సమర్పించిన నివేదిక ప్రకారం 2023-24 సంవత్సరంలో వెంకట్రావుపల్లె గ్రామానికి కేటాయించిన రూ.95,55,259/- నిధులు ఇప్పటి వరకు అసలు ఖర్చు కాలేదు.**

**రామగిరి ఎంపీపీ దేవక్క కొమురయ్య గౌడ్ ప్రోటోకాల్ నిబంధనలు సైతం పాటించడం లేదని ఫిర్యాదు అందించిన నేపథ్యంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రామగిరి మండల పంచాయతీ అధికారి కే. భాస్కర్ ను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు కలెక్టర్ సరెండర్ చేశారు.**

# ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించిన రామగిరి ఎంపీడీవో సస్పెన్షన్

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :



ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన రామగిరి ఎంపిడీఓ ఐ.రమేష్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ ఎంపిపి కార్యాలయానికి చెందిన ఎంపిడీఓ ఐ.రమేష్ డిప్యూటేషన్ పై రామగిరి ఎంపీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలలో పాటించాల్సిన ప్రోటోకాల్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎంపిడీఓ ఐ.రమేష్ తన కార్యాలయ విధుల పట్ల సైతం గౌరవపూర్వకంగా వ్యవహరించడం లేదని గమనించనైనదని, అనేక మార్లు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ జనవరి 31న జరిగిన కార్యక్రమంలో సైతం శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాత తేదీతో ఉన్న శిలాఫలకం పెట్టి బాధ్యత రహితంగా ఉన్న కారణంగా షోకాజ్ నోటీసులు జారీ చేసిన తర్వాత సదరు ఎంపిడిఓను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపిడిఓపై ఉన్న క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో సదరు ఉద్యోగి తన అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఈవీఎంల ఎఫ్. ఎల్ .సి. ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ సెక్రటరీ మల్లారెడ్డి



పజా గొంతుక గద్వాల టౌన్.....

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎం ల ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించిన హైదరాబాద్ నుంచి వచ్చిన అడిషనల్ సెక్రెటరీ మల్లారెడ్డి .శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని బియు లు, సియూ లు, వివి పాట్ ల యంత్రాలకు మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్. ఎల్ .సి) ప్రక్రియను పరిశీలించి ,ఏర్పాట్లు అన్నిబాగా ఉన్నాయని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎఫ్ ఎల్ సి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, చీర్ల శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సూపరిం డెంట్ నరేష్ , ఎన్నికల సిబంది తదితరులు పాల్గొన్నారు.

# పీ వీ కీ భారతరత్న

తెలంగాణ మట్టిబిడ్డకు దక్కిన అరుదైన గౌరవం ఇది

దేశ అత్యున్నత పురస్కారం అయిన లిభారతరత్న దక్కటం అంటే తెలంగాణ ప్రజలకే కాదు యావత్ దేశానికి గర్వకారణం.

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి



మాజీ ప్రధాన మంత్రి, దివంగత పీ వీ నరసింహారావు కు అత్యంత భారత రత్న పురస్కారం లభించింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొదటిసారిగా పరిష్కారం అందిన వ్యక్తిగా పీ వీ. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర స్వగ్రాంలో జన్మించిన పీ వీ నరసింహారావు. పీ వీ స్వగ్రామంలో గ్రామ ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు.

మరియు పీ వీ స్వగ్రామం లోని పలువురు నాయకులు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

# బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన చెన్నారెడ్డి ...

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...**



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు గజ్జల చెన్నారెడ్డి తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు తన వ్యక్తిగత కారణాల వలన పార్టీకి సమయం కేటాయించలేకపోతున్నానని అందుకే తన పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు 10 సంవత్సరాలు తనను అధ్యక్ష పదవిలో ఉండడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం...



మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

**ప్రజా గొంతుక ఓదెల :**

ఓదెల మండలం కొలనూరు రైల్వే గేటు దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా స్వీట్ల పంపిణీ చేశారు

అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగు బిడ్డ , ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కి భారత రత్న రావడం హర్షణీయం,

ఆర్థిక సంస్కరణ ల పితా మహుడు పీవీ కి భారత రత్న రావటం చాలా తెలంగాణ ప్రజలకు గర్వంగా ఉంది అని అన్నారు అదే విధంగా అసెంబ్లీలో బడ్జెట్ సమావేశంలో 6 గ్యారంటీలలో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల మీద అరగంటసేపు మాట్లాడుతూ,, 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు ఉద్యమకారుల ఊసే ఎత్తలేదు అనికానీ నేను సీఎం అయిన తర్వాత ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తానని ఉద్యమకారులకు అండగా పెద్దన్నయ్య ఉంటారని తెలియజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కర్ర లక్ష్మారెడ్డి , పెద్దిరెడ్డిరాజిరెడ్డి, భగవాన్ రెడ్డి ,గోపుకుమార్ రెడ్డి, కర్కమోహన్ రెడ్డి,బండారి చంద్రయ్య, జంగం కొమరయ్య, లక్కం సారయ్య , దేవుడిరాజరెడ్డి, యాకయ్య , గుండేటి శ్రీకాంత్, గడ్డం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు నిలువు దోపిడీ లేకుండా

# యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు





**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి: భక్తులకు ఉచిత దర్శనం...., పొట్టిమర్రి నుంచి ఉచిత రవాణా........ ఎలాంటి రుసుము లేకుండా వ్యాపారస్తులకు దుకాణాల ఏర్పాటు...... ఉచితంగా పులిహోర మంచినీటి సరఫరా........ పూర్తి ఏర్పాట్లతో భక్తజనులకు ఇబ్బంది కలగకుండా తొలి యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు. పేద సామాన్య భక్తులు అధిక సంఖ్యలో వచ్చే చెల్లూరు నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఆర్థిక నిలువు దోపిడీ చేయకుండా తగు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 21 నుండి జాతర ప్రారంభం కానుండగా పనులు వేగవంతం చేస్తూ తొలిసారి ప్రారంభమయ్యే యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర దాతల సహకారంతో ఘనంగా నిర్వహించనున్నారు. ఎక్కడా లేనివిధంగా గుట్టపైన ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణంలో గద్దెలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వేలాదిమంది బస చేసుకునే విధంగా, వందలాది వాహనాలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేసుకునేలా నాలుగు మార్గాల ద్వారా ఒక్కసారలమ్మ గద్దెల వరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణించేలా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.**

# సింగరాయ కొండలలో.. పోటెత్తిన "భక్తులు"





**కోహెడ ఫిబ్రవరి.09 (ప్రజా గొంతుక):-**

ప్రతి ఏటా పుష్య బహుళ అమావాస్య రోజు, ఒక్కరోజే శ్రీశ్రీశ్రీ ప్రతాప రుద్ర సింగరాయతర జాతర జరగడం విశేషం. సింగరాయ గుట్టల్లో వెలిసిన నృసింహస్వామి కొలిచిన వారి కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రతీతి చెందారు. కోహెడ మండలంలోని బస్వాపూర్, కూరేళ్ల, గుండారెడ్డిపల్లి, తంగళ్ళపల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న గుట్టల సోరికెలో వెలిసిన లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడానికి ఇరుకైన దారి గుండా వేల సంఖ్యలో భక్తులు కాలి నడకన కూడా వస్తారు. కాకతీయుల కాలంలో సింగరాయ అనే వాస్తుశిల్పి ప్రాజెక్టు నిర్మాణం కోసం వచ్చి ఇక్కడి ప్రకృతి అందాలకు పులకించి ఇక్కడే ఉండి పోయాడని, అప్పటి నుండి అతని పేరిట ఈ జాతర జరుగుతుందని చరిత్రకారులు చెబుతారు. ప్రతి ఏటా మాఘా శుద్ధ అమావాస్య రోజున సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఈ జాతర జరుగుతుంది.

కొండ చరియలు, చెట్ల వేర్ల నుండి జాలువారే మోయతుమ్మెద వాగు నీరు ఔషధ నీరుగా ప్రసిద్ధిగాంచిన సింగరాయగుండంలో స్నానం చేస్తే, పాపాలు హరించుకుపోవడమే కాక చర్మవ్యాధులు నశిస్తాయని భక్తుల నమ్మకం. ఇక్కడి నీటితో వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేస్తారు. చిక్కుడుకాయ శాకాహారంతో వండిన వంటలు రుచిగా ఉండటమే కాక దివ్య ఔషధంగా పనిచేస్తాయని భక్తుల నమ్మకం. ప్రతి ఏటా కుటుంబ సమేతంగా జాతరకు వచ్చి ప్రకృతి అందాల మధ్య ఉల్లాసంగా గడిపి వెళ్తుంటారు.

సింగరాయ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం, అధికారులు, పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. బస్వాపూర్, కూరేళ్ల.. రెండు గ్రామాల నుండి ఏ దారి గుండా వెళ్లిన జాతర స్థలానికి రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన నడవాల్సి ఉంటుంది.

# స్కూల్ బస్సులను కచ్చితంగా ఫిట్ నెస్ చేయించుకోవాలి.







**ప్రయివేట్ పాఠశాల బస్సులపై ప్రత్యేక డ్రైవ్.**
**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి.**
**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ వెల్లడి.**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

ప్రయివేట్ స్కూల్ బస్సులను కచ్చితంగా ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. షాద్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్.ఒకవైపు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు ప్రయివేట్ పాఠశాలల వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్.ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో రోజు ప్రత్యేక ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారి విషయంలోనూ పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం పట్టణంలోని మరియా రాణి, శాంతి విద్యా నికేతన్,ఆక్సఫర్డ్ పాఠశాలలో బస్సులపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా బస్సులకు సంబంధించిన పత్రాలను, ఫిట్నెస్, సేఫ్టీ మెజర్మెంట్స్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...బస్సులకు కూడా వేంటనే ఫిట్ నెస్ చేయించుకోవాలని.లేని పక్షంలో తమ శాఖ తనిఖీలు నిర్వహించే సమయంలో ఫిట్ నెస్ లేని వాహనాలు జప్తు చేయబడతాయని అన్నారు.ముఖ్యంగా ప్రయివేట్ పాఠశాలల బస్సులు నడిపే వారిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు.అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రైవింగ్ పై ప్రత్యేక అవగాహనా నిర్వహించడం జరిగింది.ఈ అవగాహనా కార్యక్రమాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.,కమల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్ రవీందర్ రెడ్డి, శాంతి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ అలెగ్జాండర్, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ కరస్పాండెంట్ రిజ్వాన్, ప్రత్యేక అధికారి,ట్రాఫిక్ సిబ్బంది నరసింహా గౌడ్, వెంకట్ రెడ్డి, యాదయ్య, మరియు ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్స్, తదితరులు ఉన్నారు.

# యువతకు పోటీ పరీక్షల మెటీరియల్ ను అందుబాటులో ఉంచాలి...

## -అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ



**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జిల్లాలోని గ్రంథాలయాల్లో యువతకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షల మెటీరియల్ ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం (బడ్జెట్ 2024-25) నిర్వహించారు.

ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థకి సంబంధించిన 2023-24 అంచనాలు, పద్దుల వారీగా అయిన నిఖర ఖర్చులు, 2024-25 సంవత్సరానికి గాను పద్దుల వారీగా అంచనా వేసిన ఆదాయ వ్యయాలను సభ్యులతో చర్చించారు.

అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ గ్రామ పంచాయతీల నుండి జిల్లా గ్రంధాలయ సంస్థకు చెల్లించవలసిన సెస్సు వివరాలను అడిగి తెలుసుకొని బకాయి ఉన్న గ్రంధాలయ సెస్సును వెంటనే చెల్లించుటకు జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయితీలకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లాపంచాయితీ అధికారిని ఆదేశించారు.అలాగే మున్సిపాల్టీ కమీషనర్లకు లేఖలు వ్రాస్తూ గ్రంధాలయ సెస్సు బకాయిల వివరాలు తెప్పించుకొని జమ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శిని ఆదేశించారు.

జిల్లాలోని అన్నీ గ్రంధాలయాలలో పాఠకులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని, జిల్లాలోని గ్రామ పంచాయితీ లలో పబ్లిక్ రీడింగ్ రూములను ఏర్పాటు చేయుటకు వసతి ఏర్పాటు నిమిత్తము గ్రామ పంచాయితీ వారు సిద్దంగా ఉంటే, వారి గ్రామాలలో పబ్లిక్ రీడింగ్ రూములు ఏర్పాటుకు జిల్లా గ్రంధాలయ సంస్థ తరుపున మంజూరి ఇవ్వాలని తెలిపారు జిల్లాలో డి.ఎం.ఎఫ్.టి. నిధుల క్రింద మంజూరు అయిన శ్రీ రాంపూర్ , ఓదెల, పెద్దపల్లి గ్రంధాలయాల పనులు చేపట్టుటకు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేయబడిన పబ్లిక్ రీడింగ్ రూములను వెంటనే ప్రారంభించాలని, జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలలో కంప్యూటర్లను ఏర్పాటు చేసి ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సర్వ సభ్య సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మెంబర్ కన్వీనర్, కార్యదర్శి ఎ.వి.యన్.రాజు, సభ్యులు జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి యం.డి. అయూబ్ ఖాన్, వయోజన విద్య ఉప సంచాలకులు తరుపున వారి ప్రతినిధి, జిల్లా గ్రంధాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానికి భారత్ రత్న రావడం దేశానికి గర్వ కారణం ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి



**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా....**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ**

దేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో కీలక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంస్కరణలు రూపొందించిన దివంగత మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు కి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు లభించడం దేశం గర్వించ దగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు,1991 నుంచి 96 వరకు భారత ప్రధానిగా కొనసాగిన ఆయన తెలుగు రాష్ట్రాలలో భారతరత్న పొందిన తొలి వ్యక్తిగా చరిత్రలో నిలిచాడని ఆయన పేర్కొన్నారు,హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కి సైతం భారతరత్న అవార్డు దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు,వ్యవసాయ శాస్త్రపరంగా ఆహార వృద్ధిలో స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథం ఎంతో కృషి చేశారని నూతన వంగడాలను సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు

# పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సర్వీసులు ఏర్పాటు

**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:**

రాజపేట మండలం చల్లూరు సమీపంలోని యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు వచ్చే భక్తులకు పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుచూ ఈనెల 21వ తేదీన సారలమ్మ గద్దపైకి ఊరేగింపుగా రానుందని, 22వ తేదీన సమ్మక్క గద్దెపైకి రానుందని, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఎలాంటి టికెట్లు లేకుండానే ఉచితంగా అమ్మవార్ల దర్శనం కల్పిస్తున్నట్లు వారు చెప్పారు. జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.

# జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

**ప్రజా గొంతుక గద్వాల టౌన్.........**





జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పత్తి విశ్వనాథం సూర్య ప్రభ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా, పూజారి సత్యం ఇందిరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు శ్రీధర్ సునితలు అన్నదానం చేశారు. నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది.దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణలు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# తహసిల్దార్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి



**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:**

రాజాపేట మండల బిఆర్ఎస్ నాయకులు తాహసిల్దార్ దామోదర్ కి శుక్రవారం వినతిపత్రఓ అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అహర్నిశలు కష్టపడి అప్పటి వైద్యశాఖ మంత్రి సహకారంతో యాదాద్రి జిల్లాకు వైద్య కళాశాల మంజూరి అయిందని దీనికోసం సుమారు 182 కోట్ల నిధులు కూడా ఉన్నవన్నారు . ఎన్నికల కోడ్ రావడం వల్ల శంకుస్థాపన కార్యక్రమం లేట్ అయిన సందర్భంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి కళాశాలను వేరే జిల్లాకు తరలించకపోవడం అనే ప్రయత్నాలు చేస్తుందని దీన్ని నివసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన సెగలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా రాజాపేట మండల నాయకులు కూడా తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష, పల్లె సంతోష్ గౌడ్, జస్వంత్, గుర్రం నరసింహులు, కటకం స్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, చేసిన కార్తీక్ ,బిల్లకుదురు రాజు, మంత్రాల సుమన్ ,గజ్జల రాజు, కర్రె కనకయ్య వెల్మ రాజు గౌరా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే

# కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ :
వరంగల్ జిల్లా /ప్రతినిధి:అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్ లైన్ ద్వారా మేడారం సమ్మక్క సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన సీఎం.తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం



అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని కల్పించిన ప్రభుత్వం.

## రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థుల ఎంపిక



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జునసాగర్ నియోజక వర్గం

నల్లగొండలో జనవరి30న సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్. సునీల్ ఎంపికైనాడు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ నెల 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా హన్మకొండ లో రాష్ట్ర స్థాయి పోటీలకు మా పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషకరమని,వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మా పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మరియు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆకాంక్ష హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మోదాల రవీందర్ కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నాం శ్రీనుబాబు పి.ఈ.టి. ఆవుల చంద్రశేఖర్ యాదవ్ మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ పురందరదాసుల ఆరాధన ఉత్సవాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

అపరోక్ష జ్ఞానులు నారదాంతులైన శ్రీ పురందరదాసుల ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గద్వాల, మల్దకల్ లో జరిగిన ఉత్సవాలలో వేద పాఠశాలలోని విగ్రహానికి అభిషేకాలు,పూజలు నిర్వహించారు. అనంతరం శేషదాసుల సన్నిధానంలో పల్లకి సేవ లో స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, ధీరేంద్ర దాస్, రమేష్ ఆచారి, రవి, బాబురావు, నాగరాజు శర్మ, మనోహర్ రావు,శ్రవణ్, అశోక్, వాసవి మాత దేవాలయ అర్చకులు తిరుమల రావు, జోషి శ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.గద్వాలలోని చౌలకాయ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రాణేశాచారి ఆధ్వర్యంలో పురంధర దాసుల ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరయ్యారు.

# కల్వరీ మహోత్సవంలో ఎయిడ్స్ పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

గత నాలుగు రోజులు నుండి మధిర పట్టణ పరిధి లో "అబ్బూరి మైదాన వేదిక" నందు జరిగిన ప్రముఖ అంతర్జాతీయ సువార్తికులు (హైద్రాబాద్ కల్వరీ టెంపుల్ నిర్వహకులు) బ్రదర్ డాక్టర్ పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వరీ ఫెస్టివల్ మహోత్సవం లో వేలాదిగా హాజరైన జన సమూహ ప్రాంతంలో ప్రతి ఒక్కరు హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని గురువారం రాత్రి మహాసభ ప్రాంగణంలో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్షకులు లంకా కొండయ్య తనదైన శైలిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ %ఁ%లెప్రసి విభాగం తరుపున సంపూర్ణ%శీ%గా అవగాహన పరచినారు. ఈ సందర్భంగా లంకా కొండయ్య వెంట తెచ్చుకున్న కరపత్రాలు జన సమూహానికి కొంతమంది యూత్ కు ఎయిడ్స్ అవగాహన కరపత్రాల అవగాహన నిమిత్తం పంపిణీ చేసినారు మెడలో రెడ్ రిబ్బన్ (ఎయిడ్స్ లోగో) ధరించి పాస్టర్స్ గ్యాలరీ వివిధ ప్రాంతాల (కృష్ణా ఖమ్మం జిల్లా లు) నుండి వచ్చిన ప్రజలు మధ్య ఎయిడ్స్ అవగాహన చేపట్టారు. అదే విధంగా కల్వరీ టెంపుల్ హైదరాబాద్ నుండి వచ్చిన బ్రథర్ సునీల్ సింగర్స్ బృందం మరియు కల్వరీ సోల్జర్ లకు స్టాప్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్ బులెటెన్ ద్వారా అవగాహన నిమిత్తం ప్రదర్శించి నారు. అనంతరం కల్వరీ కళ కారుల బృందం ప్రదర్శించిన ఎయిడ్స్ పై అవగాహన సాంఘీక నాటిక ప్రజలకు కను విప్పు కలిగించినది. ఈ కార్యక్రమంలో కరపత్రికలు కైండ్లి స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు వేమిరెడ్డి అనూష రెడ్డి కరపత్రికలు కొండయ్యకు ముద్రించి ఇవ్వగా కొండయ్య వాటిని ప్రజలకు పంపిణీ చేసి అవగాహన పరచినారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబెల్ ఏవంజలిస్టు మరియు మధిర మండలం పాస్టర్ ఫెలో షిఫ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎన్ బాబురావు కమిటీ నిర్వహకులు టి జీవరత్నం జి దయాకర్ నతానియేలు, జాషువా తదితరులు మరియు తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు తడిక మళ్ళ ఆనందరావు (పాస్టర్ )జాన్ వేస్లీ శ్యామ్ రావు పాస్టర్ దోర్నాల యేసుపాద%శీ% సామజిక సేవకులు సువార్తికులు కటుకూరి శ్యామారావు తదితర పాస్టర్ బృందం కల్వరీ టెంపుల్ మహా సభలు నిర్వాహకులు శ్రీనివాసరావు కలకోట కల్వరీ






టెంపుల్ నిర్వహకులు బ్రదర్ ఎస్ సమూయేలుపగిడిపల్లి విజయ్ కుమార్, జి ప్రభాకర్, పగిడిపల్లి దివాకర్, టి ఎం ఎం ఎఫ్ ఎ అధ్యక్షులు ఇ ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కి బియ్యం నిత్యవసర సరుకులు వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో చేడే శ్రీనివాస్ ఆదరణ సేవా పౌండేషన్ అవసరాన్ని గమనించి రెండువేల రూపాయలు విలువ చేసే బియ్యం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం నిత్యావసర సరుకులు అందించిన శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో చేడే శ్రీనివాస్ సముద్రాల ఉపేందర్ పాల్గొన్నారు. ఎవరైనా పెళ్లిరోజు పుట్టినరోజులు జరుపుకోవాలని అనుకుంటే మా ఆదరణ సేవ ఫౌండేషన్ లో నిర్వహించుకుని అనాధలకు ఆసరాగా ఉంటారని ఆశిస్తున్నాను.. ఇట్లు మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

## ఐ ఎన్ టి యు సి యూనియన్ డైరీ ఆవిష్కరణ



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి డైరీ 2024 ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ శశికళ మరియు జిల్లా డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిద్దప్ప చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ ఇర్షాద్, డాక్టర్ రాజు, సుపరిండెంట్ మునిప్రసాద్, ఏ ఎస్ ఓ తిరుమల రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జిల్లా యూనియన్ నాయకులు రామకృష్ణ, సాదిక్, అక్కమ్మ, శ్రీనివాసులు,నాగషేశయ్య, అబ్రహం, చంద్రన్న, హనుమంతు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి

ప్రజా గొంతుక
గద్వాల టౌన్................



జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని కేటి దొడ్డి మండల జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్వేత ప్రియదర్శిని కి బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందకపోవడంతో రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి వచ్చిందని వినతిలో పేర్కొన్నారు. ఈ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే మెస్ ఫీజులు పెంచాలని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో చిన్న చక్రవర్తి, నరేష్ ఉన్నారు.

## 56వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు సూరిపల్లి విద్యార్థల ప్రతిభ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గీసుగొండ హై స్కూల్లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖో ఖో క్యాంపులో సూరిపల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న , దొమ్మటి అనిత, 8వ తరగతి చదువుతున్న ,మూడు జానకి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు గెజిటెడ్ హెడ్మాస్టర్ ,శ్రీ బత్తుల పరమేశ్వర్ , తెలిపారు రాష్ట్రస్థాయి క్రీడలు భువనగిరి లో ఫిబ్రవరి 09 తేది నుండి 12వ తేది వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతాయని, పిఈటీ కోట రాంబాబు , తెలిపారు రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైన జానకి అనితను అలాగే వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ కోట రాంబాబు ని నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి ,వనమల్ల రత్నమాల , మరియు పాఠశాల , గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వరి , అభినందించారు అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## భవన నిర్మాణ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్



తరిగొప్పుల పరిధిలోని భోజ్య తండా గ్రామంలో భవన నిర్మాణ సంఘం కార్మికులు శుక్రవారం సమావేశమయ్యారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి పోచయ్య ఆధ్వర్యంలో భోజ్యతండ గ్రామ అధ్యక్షుడిగా లావుడ్య నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అజ్మీరా సంపత్, ప్రధాన కార్యదర్శులుగా జాటోత్ వీర, భూక్య జగపతి, కోశాధికారిగా భూక్య సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా జాటోత్ యాదగిరి, భూక్య రమేష్, భూక్య రవి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మెరుగోజు రామాచారి, మూడావత్ రాజు, చందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం కల్పించాలి.

గంగరబోయిన మహేందర్,
మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,
ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలంలో మండల సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి, పార్టీ ఉనికి కోసం పాటుపడే నిజమైన కార్యకర్తలను గుర్తించి రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను ఇవ్వాలని కోరుతూ, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డికి మరియు పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,అన్ని ఆలోచించి నిజమైన కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి పదవులు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి అధిక మెజారీ తీసుకోచ్చిన మండలాలను, గ్రామాలను గుర్తించి నామినేట్ పదవులలో స్థానం కల్పించాలని జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కోరుతున్నామని అన్నారు.

# రెండు గ్రామాల అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక











**-గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న పోటాపోటీ**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం: జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రెండు గ్రామాల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణతో గ్రామాలలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులుగా నేనంటే నేను ఉంటానని పోటాపోటీ పడుతున్నారు.దబ్బకుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రొండ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు నీలం సిద్ధులు, కందుల సత్తయ్య ప్రధాన కార్యదర్శి అనుప నర్సింలు,రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా నర్మెట ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా నరేందర్ రెడ్డి, బిక్షపతి ,చంద్రమౌళి, కార్యదర్శిగా కనకయ్య,కొన్నే గ్రామ యూత్ అధ్యక్షుడిగా ఉమ్మెత్తుల సంతోష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలుగా కొప్పరపు సంతోషిని లను ఏకగ్రీవంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి, సమన్వయ





కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .రోజుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నిడిగొండ శ్రీనివాస్, నల్లగొని బాలకిషన్ గౌడ్ ఎండి మసూద్ ఆరుగొండ పరశురాములు నూకల బాల్రెడ్డి, వంచా వెంకట్ రెడ్డి ,జిల్లెల్ల దయాకర్ రెడ్డి, బొమ్మన వేణు వందన రాముని మధుమోహన్ ,బండ కింది హరిబాబు, క్రాంతి కుమార్, వెంకటరెడ్డి , చెరుకురి శ్రీనివాస్, మాజీ సర్పంచులు వెంకట్ గౌడ్, జంగిటి నరేష్ ,ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ పదవిని వదులుకొని పీవీని ప్రధానిగా చేశారు

**- ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారత మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహా రావుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రత్న ప్రకటించడంపై ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ స్పందించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో మచ్చలేని నాయకుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. రాజకీయాల్లో ఆయన మార్గదర్శకుడు అని అభిప్రాయపడ్డారు. పీవీ నరసింహా రావును ప్రధాని మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. దేశానికి ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వస్తే వదులుకొని.. పీవీ నరసింహారావుకు సోనియా గాంధీ ఛాన్స్ ఇచ్చారని తెలిపారు. జనతా పార్టీ దేశాన్ని ముక్కలు చేసిందని గుర్తుచేశారు. పీవీ సంస్కరణలు అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించారని అన్నారు. కాగా, పీవీ నరసింహా రావు పూర్తి పేరు పాములపర్తి వేంకట నరసింహారావు. భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దక్షిణ భారత దేశానికి చెందిన వ్యక్తి.. ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి. అదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత లాంటి కొన్ని సంఘటనలకు కూడా ఆయన సాక్షిగా ఉన్నాడు. 1957లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పీవీ రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేశారు.

